జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
NEWS IS RIGHT
https://prajapalana.com/epaper.php

మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
మార్కెటింగ్ మేనేజర్ కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు:
6300015804, 8886911944

సంపుటి 4 సంచిక 174 | హైదరాబాద్, ఏప్రిల్ 12 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు:కేటీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు ఆదివారం ట్విట్టర్ వేదికగా ప్రజలతో చ%ఖంఎన్ తీ% పేరిట ముచ్చటించారు. క్రికెట్, సినిమా, రాజకీయాలు, పెట్టుబడులు, వ్యాక్సినేషన్, ఉద్యోగాలు వంటి పలు అంశాలపై నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. నెటిజన్ల ప్రశ్నలకు మంత్రి ఈ విధంగా స్పందించారు. దేశవ్యాప్తంగా వ్యాక్సిన్ కొరత ఉన్న మాట వాస్తవమే అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి మాస్క్ ధరించాలన్నారు. సీఎం కేసీఆర్ అద్భుతమైన నాయకత్వం పటిమతో రాష్ట్రంలోకి అనేక పెట్టుబడులు వస్తున్నాయి. ఈ సంవత్సరం కూడా ఈ ట్రెండ్ కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో గ్రీన్ కవర్ పెరిగిందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఐటి హబ్ నిర్మాణం కొనసాగుతుందన్నారు. త్వరలోనే టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్లతో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. తన ఫేవరెట్ క్రికెటర్ రాహుల్ ద్రావిడ్ అని అయితే ఈ మధ్య కాలంలో విరాట్ కోహ్లీ అన్నారు. జాతి రత్నాలు సినిమా బాగుందన్నారు. బెంగాల్ ఎన్నికల్లో అంతిమంగా ప్రజాస్వామ్యం గెలవాలన్నారు. నగరంలో 50కి పైగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ రానున్న పది పన్నెండు నెలల్లో పూర్తి అవుతుందన్నారు. కరోనా పైన ప్రత్యేక ప్రజలను చైతన్యం చేసే ఒక పాటను తయారు చేస్తానన్న మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కి అభినందనలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్ కి సంబంధించి ప్రస్తుతం బడ్జెట్లో నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. నిజామాబాద్ ఐటి హబ్ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరానికి సంబంధించి మరిన్ని వరద కాలువల నిర్మాణం అవసరం ఉందని అయితే ఇవన్నీ ఒక్క రోజులో రెండు రోజుల్లోనూ అయ్యేది కాదని దీర్ఘకాలికంగా నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో ప్రైవేట్ టీచర్లకు ఆర్థిక మద్దతు ప్రకటించిన రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అని ఈ విషయం ముఖ్యమంత్రి కేసీఆర్ మానవతా దృక్పథంతో వ్యవహరించారన్నారు. తెలంగాణలో లాక్ డౌన్ కు అవకాశం లేదన్నారు. నిజాంబాద్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డు ఏర్పాటు పైన%ా% అది తీసుకొస్తానని బాండ్ పేపర్ మీద హామీ ఇచ్చిన వ్యక్తిని అడగాలన్నారు. వ్యక్తిగతంగా తన కూతురికి కొడుకుకి మనసు మాట వినాలని చెప్తా అని, ప్రత్యేకంగా ఎలాంటి సూచనలు ఇవ్వనని తెలిపారు. నాగార్జునసాగర్ ఎన్నికల్లోలో ప్రజల ఆశీర్వాదం టీఆర్ఎస్‌కు ఉంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో గతానికి ప్రాతినిధ్యం వహించే జానారెడ్డి.. భవిష్యత్తుకు ప్రాతినిధ్యం వహించే యువకుడు నోముల భగత్‌కు మధ్యలో అని మంత్రి పేర్కొన్నారు.





# మహారాష్ట్రలో 3 వారాల లాక్‌డౌన్? నేడు నిర్ణయం



న్యూఢిల్లీ,ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా రెండో వేవ్‌తో తల్లడిల్లుతున్న మహారాష్ట్రలో మరోమారు లాక్‌డౌన్ విధించడం ఖాయంగా కనిపిస్తున్నది. ఆ రాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రే ఎనిమిది రోజుల లాక్‌డౌన్ విధించాలని భావిస్తున్నారు. కానీ కొవిడ్–19 టాస్క్‌ఫోర్స్ మాత్రం రెండు లేదా మూడు వారాలు లాక్‌డౌన్ విధించాలని సిఫారసు చేసినట్లు సమాచారం.కొవిడ్ టాస్క్‌ఫోర్స్ సిఫారసులపై సోమవారం సీఎం ఉద్ధవ్ ఠాక్రే ఆరోగ్యశాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులతో మరోమారు సమీక్షించనున్నారని తెలుస్తున్నది. ఆదివారం కొత్తగా 9,989 కరోనా కేసులు రికార్డు కాగా, 58 మంది మరణించారు.కొవిడ్ టాస్క్‌ఫోర్స్‌తో భేటీ తర్వాత రాష్ట్ర మంత్రి అస్లాం షేక్ స్పందిస్తూ.. లాక్‌డౌన్ రెండు వారాలు విధించాలని కొందరు, మూడు వారాలు విధించాలని కొందరు సూచించారన్నారు. లాక్‌డౌన్ అమలు చేయడానికి మార్గదర్శకాలను ఖరారు చేయాల్సి ఉందన్నారు.కొద్దిరోజులుగా వివిధ రంగాల ప్రతినిధులతో చర్చిస్తున్నట్లు శనివారం సీఎం ఉద్ధవ్ ఠాక్రే తెలిపారు. కరోనా నేపథ్యంలో ప్రభుత్వానికి చేయూతనిచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రైవేట్ దవాఖానాల యాజమాన్యాలు సీఎంకు హామీ ఇచ్చాయి.

# బహుజన కాంతిరేఖ మహాత్మా జ్యోతిరావు పూలే

## పూలే జయంతి ఉత్సవాలలో కటికల శివభాగ్యారావు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :కులవివక్ష పై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త, బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధనకై పరితపించిన యోధుడు, బహుజనుల అభ్యున్నతికి,మహిళా సాధికారతకు పాటుపడిన ధీశాలి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి ఆధ్వర్యంలో స్నేహా సంస్థల కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక చర్చాగోష్ఠిలో స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యారావు,పలువురు బహుజన ప్రొఫెసర్ లు,సంఘ సంస్కర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహా సంస్థల చైర్మన్,పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యారావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు నెరవేరాలంటే బీసీలు పెద్దన్న పాత్ర పోషించి ఎస్ సి,ఎస్టీ,మైనారిటీలను కలుపుకొని వారిలో ఓటు విలువ తెలియపరచడానికి అవగాహనా కార్యక్రమాలు చేపట్టి బీసీలు ముఖ్యమంత్రి స్థానాన్ని చేరుకున్న రోజే ఆయన ఆశయాలు నెరవేర్చిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి %జఔజ వీవఎవతీ% మరియు మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ కోఆర్డినేషన్ ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహెూన్నతమైన గొప్ప సంఘ సంస్కర్త ,సాంఘిక విప్లవకారుడు, అసమానతలను తొలగించడానికి అహర్నిశలు కృషి చేసినటువంటి మహెూన్నతమైన టువంటి దార్శనికుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇనుగాల భీమ్రావు, మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్లు, పలువురు బహుజన నాయకులు పాల్గొన్నారు.





# సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే:హరీష్ రావు



సిద్దిపేట,ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం పూలే 195వ జయంతి వేడుకలను సిద్దిపేట పాత బస్టాండ్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ,

(మిగతా 2లో...)

దేశంలో ఏ సంస్థ కూడా ఇవ్వని అవకాశం మీ కోసం
SNEHA MACS Ltd.
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS
SNEHA CLUB 20 YEARS CELEBRATIONS
స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి
7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి
డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు
చదువుకు, పెళ్ళి కోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివ భాగ్యారావు IRS, VRS
ఛైర్మన్
ఎస్. రామకృష్ణ
మాక్స్ ప్రెసిడెంట్
9133312134
రండీ...! త్వర పడండీ...!

## రాజకీయాల్లో మేమెంతో మాకంత సమాన వాటా

### బేడ బుడిగే జంగాల హక్కుల పోరాట సమితి డిమాండ్



జగిత్యాల, ఫిబ్రవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి): రాజకీయాల్లో మేమెంతో మాకాంత వాటా కావాలని బేడ బుడిగే జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు జాతీయ ఉపాధ్యక్షులు వానరాసి తిరుమలయ్య అధ్యక్షతన జగిత్యాల జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. వానరాసి తిరుమలయ్య మాట్లాడుతూ ఎస్సి లలో 59 ఉపకులాలు ఉన్నాయని జనాభాలో అధికశాతం ఉన్న బేడ బుడిగే జంగాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థానాలు కల్పించాలని, కళాకారులుగా గుర్తించాలని, పెన్షన్ ఇప్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సి.ఎం కేసీఆర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివిజన్ మండల స్థాయి నాయకులు చదుల వెంకటస్వామి, తుర్పటి రవి, చెన్నూరి వెంకటయ్య, సిరిగిరి చిన్న కనకయ్య, జి.ప్రకాష్, ముత్తయ్య, వెంకటయ్య, నర్సయ్య తదితరులు పలుగొన్నారు.

## సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే:హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీ కూర రఘోత్త %శీ% రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కె రాజనర్సు లతో కలిసి పూలే నిలువెత్తు విగ్రహానికి పుష్పాంజలి ఘటిం చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తున్నాయన్నారు. బలహీన వర్గాలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందనీ తెలిపారు. వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే పూలేకు నిజమైన నివాళులు అని పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న భారత సేవ సహకార ఫోరమ్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి: భారత సేవా సహకార ఫోరమ్ పూర్వం బసవరాజు శ్రీనివాస్ సర్వీస్ ఫ్రంట్ ఆధ్వర్యంలో తన సేవా కార్యక్రమాలు మొదలు పెట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో ఆయన సంతోషం వ్యక్తం చేసినారు గత ఏడాది మార్చి 23న ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు సమస్యలను నిర్వహిస్తున్నామని ఈ సంవత్సర కాలంలో మేము ఎంతో మంది అవసరాలకు నిత్యవసర వస్తువులు సరుకులు మాస్కులు శానిటైజర్ సరఫరా చేస్తున్నట్లు సంస్థ సభ్యులు %ఎఱశ్రీంశీఅ% బాబు తెలిపారు మరియు గతంలో ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న అత్యవసర విభాగం ఉద్యోగాలు డాక్టర్లకు నర్సులకు పారిశుధ్య కార్మికులకు పోలీసులకు మీడియా వారికి హైదరాబాదులో ఈ కరోనా సమయంలో సేవలు అందించామని జి ఎస్ ఎస్ ఎఫ్ సభ్యులు తెలిపారు

ఇప్పుడు భారతదేశంలో కరుణ సెకండ్ ప్రారంభం కావడంతో తమ సేవలను కొనసాగిస్తామని అన్ని జిల్లాలలో మాకు చేతనైనంత సహాయం చేస్తామని సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాసరావు అన్నారు సంస్థ సభ్యులు

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన :కార్పొరేషన్ మేయర్ మానవాళీ మనుగడ కోసం కృషి చేసిన మహనీయులు,విద్య ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులుని పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్ గూడ 4వ, 5 వ డివిజన్ లోనీ పలు కాలనీ లో స్వచ్ఛ ర్యాలీ నిర్వహించి కాలనీ వాసులకు తడి, పొడి మరియు హానికర చెత్త పట్ల అవగాహన సమావేశంలో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. "స్వచ్ఛ సర్వేక్షణ్-2021''లో భాగంగా నగర దీపికలు తడి, పొడి మరియు హానికరమైన చెత్త పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఆ కాలనీలో కాలనీవాసులు మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..... మహనీయుల మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులను స్మరించుకుని వారు గతంలో మానవాళి మనుగడ కోసం కృషి చేసిన మహనీయులు అని, విద్య ద్వారనే సమాజ అభివృద్ధి జరుగుతుంది అని నమ్మి ఆ దిశగా అందరినీ నడిచేందుకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. ఈ కరోనా విజృంభిస్తున్న సమయంలో మనం శుభ్రత తప్పని సరిగా పాటించాలి అన్నారు. అలాగే తడి, పొడి మరియు హానికరమైన చెత్తను ప్రజలు ఇంట్లో వేరు వేరు గా చేయకుండా బహిరంగ ప్రదేశాలలో వేయవద్దని ఆమె అందర్నీ కోరారు. స్వచ్ఛ బడంగ్ పేట్ కార్పొరేషన్ గా మార్చడమే లక్ష్యంగా పని చేయాలని నగర దీపికలకు సూచించారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కరోనా పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని మాస్క్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, భౌతిక దూరం పాటించాలని ఆమె ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, స్వచ్ భారత్ మిషన్ కోఆర్డినేటర్ బషీర్, దేవేందర్, నగర దీపికలు, మరియు మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల స్పందించక పోవడం వల్లనే హైకోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది

### కాంగ్రెసు పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం



బెల్లంపల్లి మార్చి 11 ప్రజాపాలన ప్రతినిధి :బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములు అధికారపార్టీ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్న విషయ మై ఎం ఆర్ ఓ స్థాయి నుండి కలెక్టర్ వరకు పిర్యాదు లు చేసిన ధర్నాలు నిరసనలు చేసిన ఫలితం లేకపోవడంతో హైకోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చిందని కాంగ్రెసు పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం తెలిపారు. పట్టణంలోని సర్వే నంబర్ 170 మరియు 111,118,119లోని దాదా పు 994 ఎకారాల అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని వెంచర్లు గా ప్లాట్లు చేసి ఇళ్లు నిర్మించి అమ్ముకుంటు కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని ఈ అక్రమాలపై విచారణ జరిపి ప్రభుత్వ భూముల్ని కాపాడండి అని ప్రతిపక్ష పార్టీలు గా అన్ని పార్టీలు ఏకమై విజ్ఞప్తి చేసిన అధికారులు మాత్రం తెరాస కార్యకర్తలుగా అధికారపార్టీ నాయకుల కు వత్తాసు పలుకుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడటంతో న్యాయ పోరాటానికి కోర్టుకు పోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. అలాగే పేదోడు ఇల్లు కట్టుకొని ఇంటికి నంబర్ కావాలని మునిసిపల్ కార్యాలయానికి వెళ్తే అధికారులు నంబర్ ఇవ్వటం లేదు కానీ దొంగ కాగితాలు సృష్టించి కోర్టులనుకూడా మోసం చేసేవారికి మాత్రం వెంటనే నంబర్లు ఇస్తున్నారని ఈ మాయాజాలంలో నాల్గు వందలకు పైగా నిరు పేదలు ఇంటి నబర్లకు దరఖాస్తూ చేసుకుని ఉన్నారని వారికెందుకివ్వటం లేదని పేదోని కి ఒక న్యాయం డబ్బున్నోనికి ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నిస్తున్నారు, రానున్న రోజుల్లో నిజా నిజాలు బయటపడి అధికార పార్టీ నాయకులకు సహకరించిన అధికారులు జైలు ఊచలు లెక్కపెట్టడం ఖాయమన్నారు.

## నిబంధనలు అతిక్రమించి ఏరియా ఆసుపత్రిలో చికిత్స



క్యాతన్ పల్లి, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో గత కొంత కాలంగా తరచు పలు సంఘటనలు వివాదాస్పద మౌతున్నాయి. తాజాగా రామకృష్ణ పూర్ ఏరియా ఆసుపత్రిలో నిబంధనలు అతిక్రమించి సింరేని కార్మికుల కు అందించాల్సిన వైద్యం మహారాష్ట్రం కు చెందిన కోవిడ్ రోగికి అందించిన సంఘటన బహిర్గతం అయ్యింది. ఇది వివాదాస్పదం కావడంతో వైద్యుల తీరుపట్ల స్థానికంగా చర్చ జరుగుతోంది.

వివరాల్లోకి వెళ్తే..,.

రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో ఓ ఉన్నతాధికారి తండ్రి మహరాష్ట్రలో నివాసముంటుండగా ఆ వ్యక్తికి గత వారం క్రితం కరోనా వ్యాధిసోకింది. దీంతో ఆ వ్యక్తిని రహస్యంగా ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి మొదట పరీక్షించగా కోవిడ్ నెగిటివ్ వచ్చిన ట్లు సమాచారం. రెండో సారి కూడా పరీక్షించగా కోవిడ్ పాజిటివ్ రావడం జరిగింది. దీంతో వ్యాధి సోకిన వ్యక్తికి ఆసుపత్రి డివైసిఎంవో ప్రత్యేకమైన గది ఏర్పర్చి వైద్యం అందించడం జరుగుతున్నట్లు స్థానికులు చర్చించు కుంటున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న వ్యక్తి భార్యకు కూడా కరోనా పాజిటివ్ రావడంతో మహిళ విభాగంలో ఉంచి వైద్యం అందిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. నిబంధనలు అయిక్రమించి రహస్యంగా వీరికి వైద్యం అందించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిలో వైద్యం కోసం సింగరేణి ఉద్యోగి అయినప్పటికి మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు పంపించే వైద్యులు, పొరగు రాష్ట్రంలోని కరోనా సోకిన దంపతులకు ప్రత్యేకమైన భోజనం, గదులు ఏర్పర్చడం పలు అనుమానాలకు తావునిస్తుంది.

అసభ్యంగా ప్రవర్తిస్తున్న టెక్నీషియన్ ..

ఆసుపత్రిలో టెక్నీషియన్ గా పని చేస్తున్న ఓ వ్యక్తి ఆసుపత్రికి వచ్చిన మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆసుపత్రి వర్గాలతో పాటు పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సదరు వ్యక్తి గతంలో కూడా మహిళల పట్ల అనభ్యంగా ప్రవర్తించేవాడని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో ఈ టెక్నిషియన్ పలు తప్పిదాలకు పాల్పడిన సందర్భంలో మరోసారి సమస్యలు పునఃరావృతం కాకుండా వ్యవహారిస్థానని అతను చేతి వ్రాత ద్వారా వ్రాసి అధికారులకు ఇచ్చినట్లు పట్టణంలో ప్రచారం జరుగుతుంది. ఈ సంఘటన లపై సింగరేణి ఉన్నతాధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## పలు కాలనీ వాసులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి వినతి



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన : మీర్ పేట కార్పొరేషన్ లోని 37వ డివిజన్ లో మంత్రాల చెరువు, అదే విధంగా పలు కాలనీల్లో అభివృద్ధి పనుల గురించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కాలనీ వాసులు అందరూ వినతి సమర్పించుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం లో బాలాపూర్ మండలం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 37 వ డివిజన్ కార్పొరేటర్ మోడల బాలకృష్ణ, పలు కాలనీల అధ్యక్షులు ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ఆదివారం నాడు తన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం మోడల బాలకృష్ణతో పాటు కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ..... 36వ 37 వ డివిజన్ లో ఉన్న పలు కాలనీలు గతంలో వచ్చిన భారీ అకాల వర్షాలకు కాలనీవాసులు అందరికీ దాదాపు 15 నుండి 20 కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగిందని మంత్రిగారికి విన్నవించుకున్నారు. అదే విధంగా ఆ రెండు డివిజన్ల దగ్గర్లో ఉన్న మంత్రాల చెరువు వివిధ కాలనీలో సుమారుగా 20 సంవత్సరాల నుండి వచ్చినటువంటి డ్రైనేజీ,వ్యర్థపదార్థాలు కలుస్తున్న వలన మంత్రాల చెరువు మొత్తం కలుషితం అయిపోయి పూర్తిగా బురద మయమై నీటి మట్టం తగ్గినందు వల్లన మంత్రాల చెరువును పూర్తిగా పూడిక తీసి, ఆర్ సి ఐ రోడ్డు దగ్గర ఉన్న తూమును వెడల్పుగా (పెద్దదిగా) చేయగలరని కోరారు. చెరువు చుట్టూ కట్ట ప్రమాదకర స్థితిలో ఉన్నందువలన కట్ట చుట్టూ మట్టి పోసి, దాని చుట్టూ ఒక వాకింగ్ ట్రాక్ ను చేయగలరని అదేవిధంగా ఎమ్. ఎల్ ఆర్ కాలనీ నుండి కోదండ రామాలయం వరకు పార్కుl ఏర్పాటు చేయగలరని మంత్రిగారి ని కోరారు. అకాల వర్షాల వల్ల పలు కాలనీల్లో రోడ్లు మంచినీటి పైపులైన్లు పాడైపోయినవి. మళ్లీ మరమ్మత్తుల తో పునరావృతం చేయాలని మనస్ఫూర్తిగా కాలని వాళ్లు అందరూ రిక్వెస్ట్ గా కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఎం ఎల్ ఆర్ కాలనీ వాసులు బి కే శ్రీనివాస్, శర్మ, జై శ్రీ నగర్ కాలనీ సాంబశివరావు,కాలనీ సెక్రెటరీ సురేందర్ రెడ్డి,వినాయక నగర్ కాలనీ నుంచి అధ్యక్షుడు ప్రసాద్ రావు, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, వెంకట స్వామి, శివాజీ నగర్ ప్రెసిడెంట్ శ్యామ్, వాసు, ప్రగతి నగర్ కాలనీ నుంచి పి రామచంద్రారెడ్డి, నరసింహ్మా , కాలనీలలో ఉన్నా వివిధ హొదా లో ఉన్నటువంటి కాలనీవాసులు ప్రతిపాదనతో పాల్గొన్నారు.

## మహాత్మా జోతిరావు పూలె గారి 194వ జయంతి

మూటకొండూరు ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:మాటూరు గ్రామంలో జోతిబా పూలె జయంతి ఉత్సవాలను గ్రామ పంచాయతీ ఆవరణలో ట్రస్ట్ చైర్మన్ అధ్యక్షతన ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచి పోతిరెడ్డి స్వప్న స్కైలాబ్ రెడ్డి, కేంద్రీయ స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు నరహరి , ఉపాధ్యాయులు మైలారం సత్యం, యువకులు సుదగాని ఉషగౌడ్ ,ఆకుల స్వామి , బైరపాక సిద్ధులు ,హరీష్, శివ ,మంతపురి అంజయ్య , ఇల్లెందుల శ్రీనివాస్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు. జోతిబాఫూలె 124వ ఉత్సవాలను విజయవంతం చేసినందుకు మాటూరు గ్రామ పెద్దలకు, యువకులకు పేరు పేరునా సంస్థ అధ్యక్షులు తాల్క శత్రజ్ఞ కృతజ్ఞతలు తెలియజేశారు.



## మహనీయుల అడుగు జాడల్లో నడిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

### జాతీయ అవార్డులను అందుకున్న వారిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే




రంగారెడ్డి,ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం నాడు చేవెళ్ళ మండలం గుండాల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేసి విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాడు మహనీయుల త్యాగాన్ని మారువలేమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని తెలిపారు. దేశానికి గొప్ప స్ఫూర్తినిచ్చి వారు మనందరి మధ్యలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆ మహనీయుల త్యాగాన్ని స్మరించుకుంటూ భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా యువత ముందడుగు వేయాలని సూచించారు.

**జాతీయ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే యాదయ్య**

చేవెళ్ళ మండలం గుండాల లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో ఇటీవల జాతీయ అవార్డులను అందుకున్న వారిని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు, మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్న కడమంచి నారాయణదాస్ బహుజన సాహిత్య జాతీయ అకాడెమీ వారి చేత ప్రతిష్టాత్మక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో విశిష్ట సేవలందిస్తున వడాల శ్రీనివాస్ కు సేవారత్న జాతీయ అవార్డు దక్కింది. ఈ నేపథ్యంలో వారిని ఎమ్మెల్యే సన్మానించగా వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివిధ విభాగాల్లో అవార్డుల ను అందుకున్న నారాయణ దాస్, వడాల శ్రీనివాన్ లను ఈ సందర్భంగా వారిని వారి సేవలను ప్రశంసించి కొనియాడారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తు లో కూడా ఇలాగే ముందుకు సాగాలని సూచించారు. చేవెళ్ల ప్రాంతం నుండి ఈ అవార్డులను దక్కించుకున్నందుకు గాను వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత స్త్రీశక్తి రాష్ట్ర అధ్యక్షురాలు గెద్దం ఝాన్సీ, చేవెళ్ళ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, జెడీపీటీసి మాలతీ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మద్దెల శివలీల చింటు,దళితరత్న అవార్డు గ్రహీత,అంబేడ్కర్ పూలే సేవా పురస్కార్ అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బెగరి రాజు, దళిత స్త్రీశక్తి జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, గుండాల గ్రామ సర్పంచ్ ప్రణతి మాజీ వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**సోమవారం 12, ఏప్రిల్ 2021**


## అలనాటి అగ్గిరవ్వలు

"మానవ సమాజ చరిత్రలో సామాజిక మార్పు కోసం జరిగిన ఏ విప్లవమూ స్త్రీల కీలక పాత్ర లేకుండా జయప్రదం కాలేదు" అని కారల్‌మార్క్స్ 1968లో తన మిత్రుడు కుగెల్ మాన్‌కు రాసిన లేఖలో ప్రస్తావించాడు. గుండెనిచ్చిన గున్నమ్మ, బావిరెడ్డి వియ్యమ్మ, వీరనారి అయిలమ్మ వంటి ఎందరో సామాన్య స్త్రీలు చరిత్రను మలుపు తిప్పిన పోరాటాలకు ఆద్యులయ్యారు. ఆనాటి జమిందార్ల, జాగీర్‌దార్ల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రగులుతున్న ప్రజా చైతన్యానికి పదునుపెట్టారు. మార్క్స్ భాష్యాన్ని రుజువు చేశారు. గత నాలుగు మాసాలకు పైగా రాజాధాని సరిహద్దుల్లో సాగుతున్న రైతు ఆందోళనను మన కాలంలో చూస్తున్నాం. మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం సాగిస్తున్న ఉద్యమాన్ని యావత్ ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. మన కాలంలో... అందునా మీడియా, రవాణా సాధనాలు, వగైరా బాగా అభివృద్ధి చెందిన కాలంలో జరుగుతున్న పోరాటాలివి. ఒక్కసారి చరిత్రలోకి తొంగి చూద్దాం. బెంగాల్‌లో తెభాగ', త్రిపురలో గిరిజన పోరాటాలు, కేరళలో పున్నప్ర వాయలార్, మహారాష్ట్రలో వర్లీ ఆదివాసీ పోరాటం, అన్నిటికీ ఉత్ప్రేరకంగా ఉన్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వంటివి మన తరానికి ప్రత్యక్షంగా తెలీదు. అయితే రైతాంగ ఉద్యమాల చరిత్రనెరిగిన వాళ్ళకి బాగా తెలిసిన సత్యాలు. తెలుగు రాష్ట్రాల్లో మందస, చల్లపల్లి వంటి జమీందారీ వ్యతిరేక పోరాటాలు పదుల సంఖ్యలో జరిగాయి. ఈ పోరాటాల్లో రైతులతో పాటు రైతు స్త్రీల పాత్ర చాలా గొప్పది. ఏప్రిల్ 10వ తేదీన బావిరెడ్డి వియ్యమ్మ, మరో ముగ్గురు రైతు సోదరులు తుపాకి గుళ్లకు బలైన రోజు. సరిగ్గా 2021 ఏప్రిల్ 10 నాటికి 75 సంవత్సరాలు పూర్తయ్యాయి.

వియ్యమ్మది గుంటూరు జిల్లా గాజుల్లంక గ్రామం. కృష్ణా నది ఒడ్డున ఉన్న గ్రామం. కృష్ణా జిల్లాలోని దివి తాలూకాకు సరిహద్దు గ్రామం కూడా. గాజుల్లంక, పోతార్లంక, పెసర్లంక వగైరా లంక గ్రామాలు చల్లపల్లి జమీందార్ల ఆధీనంలో ఉండేవి. కృష్ణా నదికి వరదలు వచ్చినప్పుడు రైతుల భూములు వరదల్లో కొట్టుకు పోయేవి. మరెక్కడో తేలేవి. అలా తేలిన లంక భూముల్ని జమీందారు స్వాధీనం చేసుకునేవాడు. భూములపై హక్కుల కోసం రైతులు పోరాడేవారు. జమీందారు ఆధీనంలో వున్న 60 గ్రామాల ప్రజలు భారీ శిస్తులకు వ్యతిరేకంగా దీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నారు. అందులో భాగమే వియ్యమ్మ తదితర రైతుల పోరాటం. అందులో భాగమే వియ్యమ్మ తదితరులపై జమీందారు పక్షాన పోలీసులు కాల్పులు జరపడం. ఆ కాల్పుల్లో బావిరెడ్డి వియ్యమ్మతో పాటు మత్తి సుబ్బారావు, సనకా సుబ్బారావు, తాడిశెట్టి వెంకటేశ్వర్లు అనే రైతుల ప్రాణాలు పోయాయి. మరో పోరాటం మందస జమీందారీ వ్యతిరేక పోరాటం. ఈ పోరాటంలోనే 1940 ఏప్రిల్ 1వ తేదీన వీర గున్నమ్మ మరణించింది. శ్రీకాకుళం జిల్లా మందస ప్రాంతంలో అధిక పన్నులకు వ్యతిరేకంగాను, అటవీ ఉత్పత్తులపై హక్కుల కోసం పెద్ద పోరాటమే జరిగింది. ఇటు బ్రిటిష్ పోలీసులతోను, అటు అధికార్లతోను పెద్ద పోరాటమే జరిగింది. ఈ పోరాటంలో కొంతమంది రైతులను అరెస్టు చేసి తీసుకుపోతుంటే గున్నమ్మ అడ్డుపడింది. పోలీసు బెదిరింపులకు, తూటాలకు ఆమె బెదరలేదు. పోలీసుల తూటాలు గున్నమ్మ పొట్టను చీల్చుకుంటూ పోయాయి. భర్త చిన్న వయసులోనే చనిపోయినా, అప్పటికి నిండు చూలాలుగా వున్న సాసునూరు గున్నమ్మ రైతుల పక్షాన నిలబడి బ్రిటిషు పోలీసు తూటాలకు ప్రాణాలు బలిపెట్టింది. రైతాంగ పోరాటాలకు ప్రేరణగా నిలిచింది. చాకలి అయిలమ్మ తెలంగాణా వీర వనిత. ఆమెది జనగామ దగ్గరున్న పాలకుర్తి గ్రామం. సామాన్య రైతు మహిళ. కులవృత్తి చేసుకుంటూ భూమిని సాగు చేసుకుంటూ కుటుంబం గడిపేది. తన భూమిని స్వాధీనం చేసుకునే దురుద్దేశ్యంలో పంటను కోసుకుపోవడానికి విసునూరు దేశ్‌ముఖ్ గూండాలు ప్రయత్నించారు. అప్పటికే ఆంధ్రమహాసభ సభ్యురాలిగా ఉన్న అయిలమ్మ తిరగబడింది. అయిలమ్మ భర్త, కుమారులను అరెస్టు చేశారు. అయినా లొంగలేదు. భీమిరెడ్డి నరసింహారెడ్డి వంటి నాటి నాయకుల సహకారంతో పోరుబాట బట్టి తన భూమిని దక్కించుకుంది. అయిలమ్మ సాహసం అప్పటికే రగులుతున్న తెలంగాణ ప్రజల్లో చైతన్యాగ్నిని పుట్టించింది.

ప్రజలు పోరుబాట పట్టారు. 1946 జూలై 4వ తేదీన దొడ్డి కొమరయ్య వీర మరణంతో నాటి తెలంగాణ ప్రజలు ఉవ్వెత్తున లేచారు. దొరల పెత్తనాన్ని, వారికి మద్దతిచ్చిన నైజామ్ సర్కారుని గద్దె దించారు. ఆడవాళ్లు అబలలు, అసమర్థులు కారు. అవసరమైతే తిరగబడతారని నిరూపించారు. ఆ పోరాటాలే రాష్ట్రంలో జమీందారీ, జాగిర్దారీ వ్యవస్థను రద్దు చేసి రైతాంగానికి భూములపై హక్కులు వచ్చేలా చేశాయి. ఆ పోరాటాలే రైతాంగం కాస్త ఊపిరి పీల్చుకునేలా చేశాయి.

## ఈ ఉగాది...!

ఎత్తు, పొడవు, వెడల్పుల్లాగే కాలం కూడా ఒక కొలమానం. పొడవు, వెడల్పు, ఎత్తు విషయంలో మనం ముందుకు, వెనక్కూ ఎటైనా వెళ్లొచ్చు. కానీ, కాలం విషయంలో అది సాధ్యం కాదు. 'ఆదిత్య 369' సినిమాలో మాదిరిగా కాలయంత్రంలో శ్రీకృష్ణదేవరాయల కాలానికి వెళ్లడం, ఆ తర్వాత భవిష్యత్ కాలంలోకి వెళ్లి, ఎప్పుడో జరగబోయే అణుయుద్ధాన్ని ముందే చూసేసి, కలుషితమైన వాతావరణంతో అనేక ఇబ్బందులు పడి, వర్తమానంలోనికి రావడం' వంటివి వాస్తవ ప్రపంచంలో సాధ్యం కాదు. కాలం ఎప్పుడూ ముందుకే వెళ్తుంది. వెనక్కి, పక్కకి వెళ్లడమంటూ ఉండదు. కాలం అనే కొలబద్దతో పోల్చకుండా ఏ విషయాన్నీ అర్థం చేసుకోలేం. ఫలానా వయస్సులో పాఠశాలకు పంపాలి. ఫలానా వయస్సులో పెళ్లి చెయ్యాలి, వర్షం ఎప్పుడొస్తుంది. ఎండలు ఏ సమయంలో వస్తాయి వంటి పరిణామాలను అర్థం చేసుకోడానికి కాలం అనే కొలమానంపైనే మనిషి ఆధారపడ్డాడు. పగలు, రాత్రి, చీకటి, వెన్నెల, నిమిషాలు, గంటలు, రోజులు, సంవత్సరాలు తెలుసుకోడానికి... సూర్యుని చుట్టూ భూమి, భూమి చుట్టూ చంద్రుడు తిరిగే క్రమాన్ని ప్రామాణికంగా తీసుకున్నాం. అలాగే... కాలం అనేది ప్రకృతి గమనాన్ని అర్థం చేసుకోడానికి మనకు మనమే రూపొందించుకున్న కొలమానం.

అలాంటి కొలమానంలో మరో సంవత్సరం గడిచింది. 'గతమంతా తడిసె రక్తమున.. కాకుంటే కన్నీళులతో' అన్నాడు మహాకవి శ్రీశ్రీ. గత ఉగాది కరోనాతో మొదలైంది. మళ్లీ ఈ ఉగాదికి కరోనా రెండవ దశ తిరిగి ఊపందుకుంది. కాలం పరుగెడుతూనే వుంది. కరోనా వ్యాధి సోకినవారి సంఖ్య గతేడాదికంటే ఎక్కువగా పెరుగుతూనే వుంది. కానీ, గడచిన కాలాన్ని, పోయిన ప్రాణాలను, పడిన వేదనను మాత్రం తిరిగి తీసుకురాలేం. ముందు కాలానికీ వెళ్లలేం. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసింది స్వల్పమే. కరోనా వ్యాక్సిన్‌తో ప్రజల నమ్మకాన్ని గెలవలేకపోయింది. దేశంలో సరిపోయినంత వ్యాక్సిన్ సరఫరా లేదు. తగిన మోతాదులో లభ్యం కావడంలేదని కరోనా బాధిత రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. గత కాలమంతా వలసలు, నిరుద్యోగం, ఆకలీ, కన్నీళ్లతోనే గడిస్తే... మళ్లీ ఈ ఏడాది కూడా అదే పునరావృతం అవుతోంది. మళ్లీ ఉగాదితో మొదలైంది. వలసలు, లాక్‌డౌన్‌లు, కర్ఫ్యూలు ప్రారంభమయ్యాయి. గతేడాది భయాలు... అనుభవాలు నత్త నెత్తిమీది గూడులా వెన్నంటే వున్నాయి. మరి... ఏం చూసి ఈ ఉగాది పండుగ జరుపుకోవాలి? మనిషికి భవిష్యత్‌పై ఆశ వుంటుంది. భవిష్యత్‌లో అద్భుతాలు జరగకపోయినా... మంచిరోజులైతే వస్తాయని ఆశించడం సహజం. అలాగని మానవ ప్రయత్నం మానుకుంటే... బతుకు అంధకారం అవుతుంది. 'ఎవరో వస్తారని ఏదో చేస్తారని/ ఎదురు చూసి మోసపోకుమా/ నిజం మరచి నిదురపోకుమా' అంటాడు శ్రీశ్రీ. ఎవరో ఏదో చేస్తారని ఎదురు చూడకుండా... మన ప్రయత్నం మనం చెయ్యాలి. లేకుంటే... మనం సృష్టించుకున్న సమాజం మన చుట్టూ వుంటుంది తప్ప, మన బతుకులింకా దిగజారిపోతాయి.

గత కరోనా కాలంలో రెట్టింపు కోటీశ్వరులైన వాళ్లు, ఐదారు రెట్లు ఆస్తులు పెంచుకున్నవారికి నిజంగానే మంచి రోజులొచ్చాయి. ఈ కరోనా కాలంలోనూ ప్రభుత్వం వారికి అండగానే వుంది. అందుకే వారు సంబరపడుతున్నారు. అధికారపక్షం పంచాంగం, ప్రతిపక్షం పంచాంగం వాళ్లకి కావాల్సినట్లే వుంటుంది. కానీ, ప్రజల పంచాంగం మాత్రం ఎప్పుడూ ఒకేలా వుంటుంది... ఏ మార్పూ లేకుండా. మంచిరోజులొస్తాయని, ఎవరో తెస్తారని మనం మిన్నకుంటే మంచిరోజులు రావు. గతేడాది శార్వారి నామ సంవత్సరం చేదు జ్ఞాపకాలనే మిగిల్చింది. కొత్తగా వస్తోన్న 'ప్లవ నామ సంవత్సరం'... గతం కంటే ఎక్కువ కరోనా కేసులను మోసుకొచ్చింది. అయినా, మనిషి ఆశాజీవి. గతేడాది ఏం సాధించామో ఒకసారి నెమరువేసుకుంటాం. భవిష్యత్‌లోనైనా మంచిరోజులు రావాలని కోరుకుంటాం. కార్పొరేట్లకెలాగూ మంచిరోజులొస్తాయి. ఎందుకంటే, వాళ్ల ప్రయోజనాలు కాపాడే ప్రభుత్వాలే వున్నాయి గనుక. కానీ, పేదలకు మంచిరోజులు రావాలంటే... మనలనెవరో ఉద్ధరిస్తారని ఊరుకోకుండా ఒకరికొకరు తోడు నిలిచి ఐక్యంగా కదలాలి. సమిష్టి కృషితోనే పరిస్థితుల్ని, వ్యవస్థనూ మార్చుకోవడం సాధ్యం. దానికి ఒక ప్రారంభం కావాలి. ఆ ప్రారంభానికి, ఓ సరికొత్త ఆలోచనకు ఈ ఉగాది రోజున నాంది పలకాలి.

## ఎరువుల దరువు - సాగు బరువు



ఆంధ్రప్రదేశ్‌లో వరి పంటకు ఎకరాకు ఐదు వేల రూపాయల విలువ కల్గిన ఎరువులు వాడతారు. కొత్తగా పెరిగిన ధరల వలన రైతులపై రూ. ఐదు వేల అదనపు భారం పడుతుంది. మిరప, పసుపు పంటల్లో ఎరువుల వినియోగం ఆధికంగా వుంటుంది. సగటున ఎకరాకు 20 నుంచి 25 బస్తాల ఎరువులు వాడుతారు. వీటి ధరలు 58 శాతం పెరిగితే రూ.10 వేలు ఖర్చు అదనం అవుతుంది. రాష్ట్రంలో 65 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారు. పెరిగిన ధరల ప్రకారం లెక్కగడితే కేవలం వరి రైతాంగం మీద సుమారు రూ. మూడున్నర వేల కోట్ల భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను 58 శాతం పైగా పెంచడంతో సాగు చేయడం పెనుభారమైంది. ఇప్పటికే సాగు గిట్టుబాటు కాక ఆత్మహత్యలు, ఆకలి చావుల బారిన పడుతున్న రైతులు, కౌలుదార్లకు ఇది గోరుచుట్టుపై రోకటి పోటు లాంటిది. డిఎపి ధర రూ.1200 నుండి రూ.1900కు, యన్‌పికె రూ.1175 నుండి రూ.1775కు, యన్‌పి రూ.1185 నుండి రూ.1800కు ధరలు పెంచారు. ఇదీ కరోనా సమయంలో రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బహుమతి. ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్, రబీ సీజన్లుకు కలిపి 18.50 లక్షల టన్నుల ఎరువులు వాడతారు. తెలంగాణలో 13 లక్షల టన్నుల ఎరువులను వినియోగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో వరి పంటకు ఎకరాకు ఐదు వేల రూపాయల విలువ కల్గిన ఎరువులు వాడతారు. కొత్తగా పెరిగిన ధరల వలన రైతులపై రూ. ఐదు వేల అదనపు భారం పడుతుంది. మిరప, పసుపు పంటల్లో ఎరువుల వినియోగం ఆధికంగా వుంటుంది. సగటున ఎకరాకు 20 నుంచి 25 బస్తాల ఎరువులు వాడుతారు. వీటి ధరలు 58 శాతం పెరిగితే రూ.10 వేలు ఖర్చు అదనం అవుతుంది. రాష్ట్రంలో 65 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారు. పెరిగిన ధరల ప్రకారం లెక్కగడితే కేవలం వరి రైతాంగం మీద సుమారు రూ. మూడున్నర వేల కోట్ల భారం పడుతుంది. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి భారీ కోత విధించారు. గత సంవత్సరం 5.1 వాటా నుండి 4.3 శాతానికి తగ్గింది. 20 లక్షల కోట్ల కరోనా ఆత్మ నిర్భర భారత్ ప్యాకేజీలో రైతులకు ఇప్పటి వరకు ఏమీ అందలేదు. గత సంవత్సరం వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్ రూ.లక్షా యాభై వేల కోట్లు అయితే ఈ సంవత్సరం రూ.లక్షా 48 వేల కోట్లకు తగ్గించింది. పి.ఎం.కిసాన్ పథకం కింద గత సంవత్సరం రూ.75 వేల కోట్లు కేటాయించి ఈ సంవత్సరం రూ.65 వేల కోట్లకు తగ్గించారు. పంట రుణాలపై వడ్డీ సబ్సిడీ రూ.21 వేల కోట్లు ఉంటే ఈ సంవత్సరం రూ. 19 వేల కోట్లకు కుదించారు. మద్దతు ధరల మార్కెట్ జోక్యం పథకం కేటాయింపు రూ. రెండు వేల కోట్ల నుండి రూ. 1500 కోట్లకు తగ్గింది. ఎరువుల కోసం గత సంవత్సరం రూ. 79 వేల కోట్లు సబ్సిడీ అయితే ఈ సంవత్సరం రూ. 65 వేల కోట్లు మాత్రమే అంటే రూ. 14 వేల కోట్లకు కోత పెట్టారు. అందువల్లే ఎరువుల సబ్సిడీ తగ్గింది. ఈ రోజుకి కూడా 40 శాతం యూరియా, 60 శాతం డిఎపి 100 శాతం పొటాషియంను దిగుమతి చేసుకుంటున్నాం. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయ రంగానికి భారీగా సబ్సిడీలు ఇస్తున్నాయి. 2016 సంవత్సరంలో అమెరికా ప్రభుత్వం సగటున రైతుకు 7250 డాలర్లు, జపాన్ ప్రభుత్వం 3480 డాలర్లు సబ్సిడీ అందజేశాయి (ఒక డాలరుకు 75 రూపాయలు). భారత దేశంలో రైతుకు సగటున కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సబ్సిడీ 2018-19 సంవత్సరంలో కేవలం 49 డాలర్లు మాత్రమే. ఎంత సిగ్గుచేటు! ప్రతి సంవత్సరం సాగు ఖర్చులు పెరుగుతున్నప్పటికీ పండిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు. డాఎంస్వామినాథన్ సిఫార్సులు అమలు చేయడం లేదు. దీనివల్ల తక్కువ ధరలకే పంటలను దళారులకు అమ్ముకొని సంవత్సరానికి దేశవ్యాప్తంగా రూ.రెండున్నర లక్షల కోట్లు రైతులు నష్టపోతున్నారు.

దేశంలో 50 శాతం, రాష్ట్రంలో 80 శాతం భూమిని కౌలురైతులే పండిస్తున్నారని ఓ అంచనా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రైతు భరోసా కౌలు రైతులకు చెల్లించడం లేదు. పంట రుణాలు ఇవ్వటం లేదు. కౌలు గుర్తింపు కార్డు లేకపోవడం చేత కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరలకు పంటలు అమ్ముకునే అవకాశం లేకుండా పోయింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాలకు పరిహారం కూడా అందడం లేదు. మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా 50 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మన రాష్ట్రంలో రెండు వేల మందికి పైగా రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇందులో 90 శాతం కౌలురైతులే. దీనికి ప్రధానమైన కారణం ప్రతి సంవత్సరం పెరిగే సాగు ఖర్చులు, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం. ఏటేటా పెరిగే కౌలు రేట్లు, వడ్డీ రేట్లతో వ్యవసాయం భారంగా మారింది. కృష్ణా జిల్లా చల్లపల్లి ఏరియాలో ఎకరానికి 28 నుండి 32 బస్తాలు కౌలు, గుంటూరు జిల్లా కొల్లూరు ప్రాంతంలో ఎకరానికి రూ. 40 వేల నుండి రూ.50 వేలు నగదు కౌలు ఉంది. పండించిన పంటలో 30 శాతం మించి కౌలు చెల్లించకూడదని చట్టాల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోదు. అన్నదాతలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు 58 శాతం పెంచడం దారుణం. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, పురుగుమందుల ధరల పెంపుతో సాగు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. ఇప్పుడు ఎరువుల ధరలు పెరుగదల మూలిగే నక్కపై తాడి పండు పడ్డ చందంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి.

## టీకాల వేగం పెంచాలి..!

కరోనా వైరస్ మహమ్మారి మరోసారి వివిధ రాష్ట్రాల్లో ఉగ్రరూపం దాల్చి దడపుట్టిస్తుండగా దాని కట్టడిపై ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ముఖ్యమంత్రులతో వర్చువల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నాయన్న విషయంలో పౌరులందరికీ ఈ సమావేశం తర్వాత మరింత స్పష్టత వచ్చింది. నిరుడు మాదిరి టోకున లాక్‌డౌన్ విధించే అవకాశం లేదన్న అభిప్రాయం కలిగింది. దానికి బదులు ఆ మహమ్మారి తీవ్రత బాగా వున్నట్టు నిర్ధారణ అయిన ప్రాంతాలపై పరిమితులు విధించటం ఉత్తమమని ప్రధాని సూచించారు. గత అనుభవాలరీత్యా కొన్నిచోట్ల స్వస్థలాలకు వెళ్లేందుకు వలసజీవులు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ స్పష్టత రావటం చాలా అవసరం. ఈ సమావేశాన్ని వీక్షించినవారికి మరో విషయం అర్థమైంది. దేశంలో చాలినంత పరిమాణంలో కరోనా వ్యాక్సిన్లు లేవు. వయోపరిమితులతో పని లేకుండా అందరికీ టీకా ఇవ్వటం కుదరదని మోదీ చెప్పటంతోపాటు, అభివృద్ధి చెందిన దేశాలు సైతం దాన్ని పాటించటం లేదన్న సంగతిని ప్రస్తావించారు. అయితే దేశంలో ప్రస్తుత పరిస్థితేమంటే... అందరికీ టీకా ఇవ్వటం మాట అటుంచి, చాలా రాష్ట్రాల్లో అర్హులైన అందరికీ వ్యాక్సిన్ ఇచ్చే స్థితి అయినా లేదు. ఇది ఆందోళన కలిగించే అంశం. వ్యాక్సిన్ ఉత్పత్తి అవసరమైనంత లేకపోవటం, వివిధ దేశాలకు దాన్ని ఎగుమతి చేయడం ఇందుకు కారణం. ఒకవైపు కరోనా మహమ్మారి తీవ్రత దేశంలో బాగా ఎక్కువైంది. తాజాగా బయటపడిన కేసుల సంఖ్య 1,31,000 పైమాటే. కేసుల్లో అందరినీ మించిన మహారాష్ట్రలో శుక్రవారం కొత్తగా బయటపడినవి 56,286. దేశవ్యాప్తంగా ప్రస్తుతం కేసుల సంఖ్య 13 లక్షలు దాటింది. మరణాల సంఖ్య కూడా అందరినీ భయపెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి విసిరిన పంజాలో చిక్కుకున్న దేశాల జాబితాలో ఇప్పుడు మనం మూడో స్థానంలో వున్నాం. ప్రస్తుతం ప్రపంచంలో అందరికన్నా అగ్రభాగాన వున్న అమెరికాలో కొత్త కేసుల సంఖ్య తగ్గుతుండగా మన దేశంలో మాత్రం ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి.తాజా గణాంకాలన్నీ ఆ మహమ్మారి ఊబిలోకి మనం క్రమేపీ ఎలా దిగబడిపోతున్నామో చెబుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలన్నీ సమష్టిగా పనిచేసి ఈ గండం నుంచి గట్టెక్కడం ఎలాగన్న అంశంపై దృష్టి పెట్టాలి. రాష్ట్రాలు కరోనా కట్టడిపై శ్రద్ధ పెట్టడం లేదని కేంద్ర ఆరోగ్యమంత్రి హర్షవర్ధన్ విమర్శిస్తున్నారు. కేంద్రం చాలినన్ని వ్యాక్సిన్లను అందజేయటం లేదని విపక్షాల ఆధ్వర్యంలోని ప్రభుత్వాలు ఆరోపిస్తున్నాయి. మొన్న మహారాష్ట్ర ఆరోపించగా, ఇప్పుడు రాజస్థాన్ వారితో శ్రుతి కలిపింది. వారే కాదు...బీజేపీ ఏలుబడిలోని గుజరాత్ ప్రభుత్వం సైతం టీకాలు సరిపోవటం లేదని ఆందోళన వ్యక్తం చేసింది. నిజానికి ఇది పరస్పరం ఆరోపణలు చేసుకునే సందర్భం కాదు. విమర్శలు గుప్పించుకునే సమయం కాదు. వారి ఆరోపణలమాటెలావున్నా నిర్దేశించిన వయోపరిమితిలోని వారికైనా టీకాలివ్వటం ఎందుకు సాధ్యపడటంలేదో కేంద్ర ప్రభుత్వం చెప్పాలి. దేశవ్యాప్తంగా కనీసం పది రాష్ట్రాల్లో కరోనా తీవ్రత చాలా ఎక్కువుందని తెలుస్తున్నది కనుక ముందు ఆ రాష్ట్రాలకైనా సమృద్ధిగా టీకాలు అందుబాటులో వుంచాలి. జూలై నెలాఖరుకల్లా 30 కోట్లమందికి టీకాలివ్వటం లక్ష్యమని కేంద్రం చెబుతోంది. కానీ ఇంతవరకూ కోటీ 40 లక్షలమందికి మాత్రమే టీకాలిచ్చారు. మనం ఎంతగా వెనకబడ్డామో, లక్ష్యసాధనకు ఎంత దూరంలో వున్నామో ఈ గణాంకాలే చెబుతున్నాయి. ప్రధాని అంటున్నట్టు అన్ని వనరులూ అందుబాటులో వుండే అభివృద్ధి చెందిన దేశాలు సైతం అందరికీ టీకా ఇచ్చే పరిస్థితిల్లో లేకపోవటం నిజమే కావొచ్చు.

# సిద్దిపేట ప్రజల రైల్వే స్టేషన్ స్వప్నం సాకారం

## 5.5 కోట్లతో రైల్వే స్టేషన్ నిర్మాణం పనులకు శ్రీకారం... మంత్రి హరీష్ రావు చొరవతో శరవేగంగా పనులు,హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



సిద్దిపేట, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:సిద్దిపేటలో రైల్వేస్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5.5 కోట్లు కేటాయించిన నేపథ్యంలో భూమి చదును ప్రక్రియ తాజాగా ప్రారంభమైంది. త్వరలోనే మార్కింగ్ ఇవ్వనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. నర్సాపూర్‌లో ఇప్పటికే రెవెన్యూ అధికారులు స్టేషన్ నిర్మాణానికి దాదాపు 55 ఎకరాల భూమిని సేకరించారు. మరో ఐదు ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఈ దిశగా అన్నదాతలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ఇక్కడ 200 మీటర్ల వెడల్పు, 1,600 మీటర్ల పొడవుతో నర్సాపూర్ రెండు పడక గదుల ఇళ్ల సముదాయానికి సమీపంలో నిర్మిస్తున్నారు. 600 చ.మీ.విస్తీర్ణంలో జీం2 పద్ధతిలో భవనం నిర్మించనున్నారు. స్టేషన్ మాస్టర్ కార్యాలయంతో పాటు, పార్కింగ్, వీఐపీ లాంజ్, ఫస్ట్ క్లాస్, జనరల్ వెయిటింగ్ లాంజ్‌లు ఉండనున్నాయి.

**మూడు ప్లాట్‌ఫాంల నిర్మాణం**

స్టేషన్‌లో మూడు ప్లాట్‌ఫాంలు నిర్మించనున్నారు. రెండు జనరల్ కాగా, మరొకటి గూడ్స్ ప్లాట్‌ఫాం. ఒకటో ప్లాట్‌ఫాం నుంచి రెండు, మూడవ ప్లాట్‌ఫాంలకు వెళ్లడానికి అండర్‌పాస్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే రైల్వే సిబ్బందికి 14 ఎకరాల విస్తీర్ణంలో క్వార్టర్లు నిర్మించనున్నారు. ఈమేరకు 13 ఎకరాల భూమి సేకరించినట్లు అధికారులు వెల్లడించారు. దీని చుట్టూ ఇప్పటికే దాదాపు 1,200 మీటర్ల ప్రహరీ నిర్మించారు. మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి రైల్వేలైన్ ప్రాజెక్టులో భాగంగా తొలి దశ కింద ఇప్పటికే గజ్వేల్ వరకు లైన్ నిర్మాణం పూర్తయింది. ట్రయల్ రన్ జరిగినా అధికారికంగా రాకపోకలు ప్రారంభించలేదు. రెండో దశలో భాగంగా ప్రస్తుతం గజ్వేల్ నుంచి కొండపాక మండలం దుద్దెడ వరకు పనులు జరుగుతున్నాయి. పలు చోట్ల వంతెనల నిర్మాణం చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్రాజెక్టులు పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎప్పటికప్పుడు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో ఈ అంశంపై చర్చిస్తున్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఈ లైన్ కోసం రూ.30 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే ఏఈ సోమరాజు విలేకరులతో తో మాట్లాడుతూ...భూమి చదును ప్రారంభించామని, త్వరలోనే మార్కింగ్ ఇస్తామన్నారు.



## పలు కాలనీలలో పర్యటించిన కార్పొరేషన్ మేయర్

బాలాపూర్, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి: 31 వ డివిజన్ లోని పరిసరాల పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య కార్మికుల సిబ్బందికి మేయర్ సూచించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31 వ డివిజన్ లో ఉన్న పలు కాలనిలలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఆదివారం నాడు ఉదయం శ్రీవిద్యా టౌన్ షిప్, శ్రీ సాయి బాలాజీ, బాలాజీ నగర్ కాలనీలలోపర్యటించారు. ఆమె పర్యటించి కాలనీ సమస్యలను కాలనీవాసులు అడిగి తెలుసుకున్నారు. అలాగే శానిటేషన్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులతో ఆమె మాట్లాడుతూ... కరోనా మళ్ళీ విజృంభిస్తున్న నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య కార్మికుల సిబ్బందికి సూచించారు. కాలనీవాసులు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం మహాత్మా జ్యోతిబా పూలే :వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ప్రజా పాలన : నేటి యువతకు మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు ఆదివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొని పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఆదర్శం మహాత్మా జ్యోతిబా పూలే అన్నారు. కుల రహిత సమాజం ఏర్పాటు చేయుటకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సమాజంలో చదువు ఎంతో విలువలను నేర్పుతుందని బడుగు, బలహీన వర్గాలను చదువుకునే దిశగా తాను ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా మహిళలు వంటింటికే పరిమితం కాదని చదువుకుని సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని తన భార్యకు చదువు నేర్పి తన ద్వారా మహిళలకు చదువు నేర్పిన ఘనత పూలేకు దక్కిందని కొనియాడారు. నేటి యువత మహనీయుల చరిత్రలను తెలుసుకొని వారి ఆశయాలకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డిపేట్ టిఆర్ఎస్ నాయకుడు దత్తు, శుభప్రద్ పటేల్, శ్రీనివాస్, బిఆర్ కిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కాలనీలలో దశలవారీగా అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి





బాలాపూర్, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి: అంచెలం చెలుగా ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో ప్రగతి హిల్స్ కాలనీలో 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు ముఖ్య అతిథి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... దశల వారీగా అభివృద్ధి పనులు అతి తొందరలో పూర్తవుతాయని హామీ ఇస్తూ , అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలను వాడాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ బి సుమన్ రావు, డి ఇ సత్యనారాయణ, ఏ ఇ కృష్ణయ్య, కార్పొరేషన్ మేయర్ దుర్గా దిప్ లాల్ చౌహన్, బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షురాలు సిద్దా లావణ్య బీరప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ కామేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు తదితరులు మహిళా మణులు పాల్గొన్నారు.

## లంకా కొండయ్యకు పౌర సన్మానం



మధిర ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలం వంగవీడు గ్రామ టీ ఆర్ యెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ మాజీ ప్రసిడెంట్ శ్రీ బండి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్పంచ్ బొగ్గుల పద్మావతి వీరారెడ్డి అధ్యక్షతన లిఆశా మిత్ర సామాజిక సేవకుడు ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్యలి కు పీవీ శత జయంతి జాతీయ జ్యూరీ అవార్డు అందుకున్న సందర్భంగా వంగవీడు గ్రామ పెద్దలచే ఘనంగా పౌర సన్మానం జరిగినది. ఈ సందర్బంగా బండి వెంకటేశ్వర్లు సర్పంచ్ బొగ్గుల పద్మావతి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలనుండి %ఫ్ట్రఅజ% / ఎయిడ్స్ అవగాహనతో పాటు ప్రధానముగా జానపద కళా రూపాలతో వివిధ సామాజిక సేవా సహాయ కార్యక్రమంలు చేయటం అభినందనీయం అని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లొ గ్రామ పెద్దలు గుడిద నాగేశ్వర్రావు గుడిద వెంకటేశ్వర్లు బొగ్గుల వీరారెడ్డి బానోతు బంగి సొసైటీ డైరెక్టర్ గుగులోతు వస్ర మ్ మోదుగు సంపత్ చటపల్లి వెంకటేశ్వర్లుభూక్యా భద్రు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కొండయ్య మాట్లాడుతూ వంగవీడు గ్రామ పెద్దలు నా సేవలు మెచ్చి లిపౌర సన్మానంలి ఏర్పాటు చేయటం గర్వించ దగ్గ విషయం అని అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువుల గోదాంను ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల, ఏప్రిల్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తక్కళ్ళపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 16 లక్షల 50 వేలతో నిర్మించిన ఎరువుల గోదాంను సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మన్ లోక బాపురెడ్డి జడ్పీ వైస్ ఛైర్మన్ హరిచరణ్ రావు జడ్పీటీసీ నాగం భూమయ్య ఎంపీపీ రేవతి ప్యాక్స్ చైర్మన్ దేవరాజం సర్పంచ్ మొలిగె లక్ష్మీ ఎంపీటీసీ జిల్లా లక్ష్మీ నాయకులు రైతులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహనీయుడు జ్యోతిరావు పూలే



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ప్రజా పాలన : స్త్రీ విద్య కొరకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని వికారాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కండ్లపల్లి రవీందర్ అన్నారు. ఆదివారం వికారాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన చిత్రటానికి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం.రవీందర్, జిల్లా ప్రధనకార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఆనంద్,ఉపాధ్యక్షులు వెంకటరమణ, జాయింట్ సెక్రటరీ జావిద్, కార్యదర్శులు శేఖర్,కార్యనిర్వహక కార్యదర్శి రవీందర్,సభ్యులు రాజు, మాచన్నగారి గైబులు ముదిరాజ్, రత్నం, జమిల్, నాగిరెడ్డి, ప్రవీణ్ చారి,జగదీష్, వెంకట్, దేవేందర్, మహేందర్,ప్రమోద్,శ్రీకాంత్, అశోక్ లు పాల్గొన్నారు.

## బహుజన సామాజిక తత్వవేత్త సామాజిక మార్గదర్శకుడు జ్యోతిరావు పూలే : ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, ఏప్రిల్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వెనుకబడిన తరగతుల జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే 195 వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్ణ వివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం కుల లింగ వివక్షకు తావు లేకుండ విద్య ద్వారానే సామాజిక సమానత్వం ఆర్థిక సమున్నతికి బాటలు వేసిన మహాత్మా ఫూలే ఆలోచన విధానాన్నే స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. మహాత్మా ఫూలే విదేశీ విద్యానిధి పేరుతో విదేశీ విద్యను ప్రభుత్వ ఖర్చుతో బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అందజెస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ బాలే శంకర్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల ఆశా జ్యోతి పూలే:కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



మేడిపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనుల ఆశాజ్యోతి జ్యోతిరావు గోవిందరావు పూలే 194 వ జయంతి కార్యక్రమాన్ని చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జ్యోతిరావు పూలే 194 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ జ్యోతిరావు గోవిందరావు ఫులే సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, రచయిత. బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు అనీ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన తన చివరి శ్వాస వరకు కృషి చేశారని కొనియాడారు. మూఢవిశ్వాసాల నివారణకు స్త్రీ విద్య, అభివృద్ధి తోడ్పడిన గొప్ప సంఘ సంస్కర్త అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, కొంపల్లి రాజ్ కుమార్ కొకొండ జగన్, అల్లిబిల్లి మహేందర్,బింగి శ్రీనివాస, మహమూద్, యాదగిరి ,పోచయ్య , పుష్ప రాజ్, బాలు, రమణ గుప్తా కుమార్, శ్యామ్ పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

జగిత్యాల, ఏప్రిల్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మరియు బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రవి గుగులోత్ మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతులు దళిత బహుజన జాతుల కోసం నిరంతరం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు పూలే అని ఆయన అన్నారు. కలెక్టర్ తో పాటు వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## టీ.టీడీపీ కార్యాలయంలో జ్యోతిరావుపూలేకు నివాళులు

జగిత్యాల, ఏప్రిల్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 195వ జయంతిని నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పూలే వెనుకబడిన జాతులు పేద బడుగు బలహీన వర్గాలకు నిరంతరం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు దేగం యాదగౌడ్ గోపాలరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి రాజన్న ఏలేటి సురేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి. అక్కినపెల్లి కాశినాథ్ సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే:జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, ఏప్రిల్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లాజడ్పీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని పూలే చిత్రపటానికి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నూతనంగా విధులలో చేరిన సిఈఓ టి. శ్రీనాథ్ రావు డిప్యూటీ సిఈఓ సంధ్యారాణి చైర్ పర్సన్ వసంతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాల అణచివేతకు గురెట్కన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడని పూలే అని అన్నారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాడి పేదప్రజానీకం కోసం అణగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలియజేశారు.

# పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11, ప్రజాపాలన: బడుగు, బలహీన వర్గాల, మహిళల అభ్యున్నతికై నవసమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలు ప్రతి ఒక్కరు అవలంభించాలని జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఖాజా నజీమొద్దీన్ అలీ అప్సర్ తో కలిసి జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే మన ఇంటి నుండే ప్రారంభించాలని చెప్పి ఆ దిశగా తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి ఆమె ద్వారా మహిళలకు విద్య అందించారని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని అన్నారు. ఆయన మహిళా సాధికారత కోసం విశేష కృషి చేశారని అన్నారు. బాలికలకు చదువు ఎంతో అవసరమని ఆలోచించి, భావిభారత దేశ సామాజిక వ్యవస్థ ప్రగతి పథాన్ని ఎంతో దూరదృష్టితో ఊహించి మొట్టమొదటి బాలికల పాఠశాలలు స్థాపించిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు. అంటరానితనం కూడదని నిమ్న జాతుల వారికి ఆశ్రయం కల్పించి వారి పిల్లలకు చదువు నేర్పించారని గుర్తుచేశారు. వితంతు పునఃవివాహాలను ప్రోత్సహించారని, బాల్యవివాహాలు, మూఢాచారాలు ఖండించారని పేర్కొన్నారు. పూలే సిద్ధాంతాలను ఆచరణలో పెడితే తప్పకుండా దేశంలో సామాజిక మార్పు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సురేష్, జిల్లా క్రీడా, యువజన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి వై.సంపత్ కుమార్, వసతి గృహాల వార్డెన్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 195వ జయంతి వేడుకలు



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి : మండల కేంద్రంలో గల శాఖ గ్రంథాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే 195 వ జయంతి ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పూలేకు దళిత బహుజన సంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి మాట్లాడుతూ భూ సమస్య కుల మత వ్యవస్థలు రాజ్య హింసకు వ్యతిరేకంగా తన జీవితమంతా పోరాడిన సామాజిక విప్లవ సేనాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కందుల అంజయ్య,గ్రంథాలయ చైర్మన్ పబ్బు వెంకటరమణ, మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పల్లెర్ల సుధాకర్, బిసి సంఘం టౌన్ అధ్యక్షుడు నాన్నచెర్ల రమేష్, బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు బత్తిని బిక్షపతి,ఎమ్మార్పీఎస్ మండల వైస్ ప్రెసిడెంట్ పల్లెర్ల రామచందర్,బీసీ సంఘం మండల ఉపాధ్యక్షులు పలుసం రాజు,టిఎమ్ఆర్ఎస్ మండల నాయకులు ఎర్ర మహేష్ బీసీ సంఘం పట్టణ కార్యదర్శి శివ,గ్రంథాలయ ఇంచార్జి పిట్టల ఆంజనేయులు,పెరుమండ్ల యాదగిరి,సంతోష్ కుమార్, బూడిద భాస్కర్,ఆత్మీయ భారతి సంస్కృతిక రెబ్బ మల్లికార్జున్,ఆటో యూనియన్ అధ్యక్షుడు బత్తిని బాలరాజు,డిసిఎం జనరల్ సభ్యులు లగోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి:టిడిపి నాయకులు, శ్రేణుల ధర్నా



మధిర, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:అధికార పార్టీ ఎన్నికల హామీ లో భాగంగా చేసిన వాగ్దానం మేరకుమధిర శివాలయం వద్ద వైరానదిపై కాజ్వేబి నిర్మాణం వెంటనే చేపట్టాలనిరాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం డిమాండ్ చేశారు. ఆదివారం మధిర అర్బన్ ,రూరల్ టీడీపీ శాఖల ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు శివాలయం వద్ద చెక్ డ్యాం నిర్మాణం చేపడుతున్న ప్రాంతంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా డా.రామనాధం మాట్లాడుతూవైరా నదిపై , మధిర మడుపల్లి ప్రజల రాకపోకల సౌకర్యార్థం మధిర శివాలయం వద్ద 28 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కూడిన ప్రతిపాదిత కాస్ వే కమ్ చెక్ డాం నిర్మాణం ఒకేసారి చేపట్టాలన్నారు. ప్రస్తుతం కేవలం చెక్ డాం నిర్మాణ పనులు మాత్రమే చేస్తున్నారని అవీ లోపభూయిష్టంగా ఉన్నాయని సొంత ప్లాన్ ప్లాన్ ప్రకారం నిర్మాణం చేపట్టారని ఎన్నికల హామీ దరిమలా రూపొందించిన ఒరిజినల్ ప్లాన్ లోని కాజ్ వే అంశంను కావాలని విస్మరించి కాంట్రాక్టర్ కోసం కడుతున్నారని. అన్నారు. పనులు ఆపకుంటే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని అక్కడవున్న అధికారులను హెచ్చరించారు. అలానే హామీలు ఇచ్చి ఎన్నికయిన అన్ని స్థాయిల అధికారపార్టీ ప్రజా ప్రతినిధులందరూ దీని విషయమై తగిన అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయట మైనది. లేనిచో వారి శుష్క హామీలకు ప్రజలు గుణపాఠం చెపుతారని తెలుగుదేశం నాయకులు హెచ్చరించారు. ధర్నాలో పాల్గొన్న నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం మైనీడి జగన్మోహన్ రావుమల్లాదిహనుమంతరావు మారనీడుపుల్లారావు వీరమాచినేని శ్రీనివాసరావు మాదల నరసింహారావు వంగాలరామకోటి వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు చావా శివాజీ పోతినేని కృష్ణ చెరుకూరి కృష్ణారావు పాశం రామనాథం గద్దల ప్రకాశరావు కోటేశ్వరరావు దొ పాటి అనిల్ కుమార్ వూట్ల సునీల్ వూట్ల నవీన్ పరమేశ్వరరావు సుదుగొనట్ల రామారావు పంగా జగ్గయ్య భద్రం వేల్పుల చిరపంగి ఆశీర్వాదం కొండ వెనుకొండ కృష్ణమూర్తి పోతినేని వరమ్మ మన్నెపల్లి రత్నకుమారి కోనేరు రాణి గద్దం మల్లి ఖార్జునరావు గద్దల ఆనందరావు గద్దల సుందర రావు చుట్టు వెంకటేశ్వరులు తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభం ప్రారంభించిన సర్పంచ్



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి : మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో చలివేంద్రాన్ని సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా కిరణ్,వార్డ్ మెంబర్స్ ఖుర్షీద్,రాపోలు వరలక్ష్మి శ్రీనివాస్,దోగిపర్తి సంతోష్,రమేష్ యాదవ్, బత్తిని లింగయ్య,పబ్బు సురేందర్,మైసోల్ల లక్ష్మి నర్సు,ప్రవీణ్,పంచాయతీ సెక్రటరీ ఆనంద్,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత పరిష్కారం







బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గత ఏడాది అకాల వర్షాల వల్ల వరద ముంపు శాశ్వత పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో వరద కాలువ పనులకు 10 లక్షల 50 వేలు వ్యయంతో ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ దుర్గా దిప్ లాలూ చౌహన్, టిఆర్ఎస్ అధ్యక్షురాలు సిద్దాల లావణ్య బీరప్పు, వర్కింగ్ ప్రెసిడెంట్ కామేశ్వర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీసీ సెల్ అధ్యక్షులు దిండు భూపేష్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు గజ్జల రామ్ చందర్,కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు, డీ ఈ సత్యనారాయణ, ఏఈ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |


## సర్పంచ్ ఆధ్వర్యంలో కరోనా వ్యాక్సిన్



మధిర, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం మాటూరు పేట గవర్నమెంట్ హాస్పిటల్ నందు దెందుకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కోట విజయశాంతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ (ఉద్యోగులు) సిబ్బందికి కరోనా వ్యాక్సినేషన్ చేపట్టారు. మల్టీపర్పస్ ఉద్యోగి కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న దోర్నాల కృష్ణ తదితర సిబ్బంది. సందర్భంగా సర్పంచ్ కోట విజయశాంతి మాట్లాడుతూ ప్రజలందరూ కరోనా వ్యాధి నియంత్రణ కోసం అందరూ వ్యాక్సిన్ తీసుకోవాలని విధిగా ప్రతి ఒక్కరూ మాస్కులు కంపల్సరిగా ధరించాలి అని అవసరమైతేనే ఇంటి నుండి బయటికి రావాలని సామాజిక దూరం పాటిస్తూ కరోనా మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయం మొదటి డోస్ అనంతరం రెండవ డోసు28 రోజుల తర్వాత వేయించుకోవాలని కోవిడ్ వ్యాక్సిన్ విషయంలో ఎటువంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అపోహలు కి గురి కావద్దని ప్రభుత్వం సూచనల ప్రకారం ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలి అని కోరారు. గ్రామ ప్రజలందరి ఆరోగ్యం కొరకు శుభ్రత పరిశుభ్రత పాటిస్తూ ఫ్రంట్లైన్ వారియర్స్ గా ఎల్లప్పుడూ దెందుకూరు గ్రామ మల్టీపర్పస్ సిబ్బంది విధినిర్వహణలో ముందు ఉంటారని కరోన రహిత గ్రామంగా దెందుకూరు గ్రామ పంచాయతీని చేస్తామని ఆమె వెల్లడించారు

## వ్యాక్సిన్ వేయించుకున్న సిపిఐ నాయకులు




మధిర,ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం మాటూరు పేట హాస్పటల్లో కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లవరం మందడపు నాగేశ్వరావు గారి తో పాటు వారి సతీమణి మహిళా సమైక్య జిల్లా నాయకురాలు మందడపు రాణి గారు వారి కుటుంబ సభ్యులు వ్యాక్సిన్ వేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మందడపు నాగేశ్వర్ గారు మాట్లాడుతూ ప్రజలందరూ కరోనా వ్యాక్సిన్ వేయించుకొని కరోనా వ్యాధి నియంత్రణ కోసం అందరూ కరోనా వ్యాక్సిన్ వేయించుకోవాలి అని తెలియజేశారు.

## వ్యాక్సిన్ రెండవ డోస్ వేయించుకున్న టీఆర్ఎస్ నాయకులు



మధిర, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:ఆత్మ కమిటీ చైర్మన్ మరియు టిఆర్ఎస్ నాయకులు శ్రీ రంగిశెట్టి కోటేశ్వరరావు గారు ఈరోజు రెండో డోసు కరోనా వ్యాక్సిన్ వేయించుకోవడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ కరోనా వ్యాక్సిన్ వేయించుకుని మాస్కులు ధరించి సోషల్ డిస్టెన్స్ పాటించాల్సిందిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

## జ్యోతిరావు పూలే తెనుగోళ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నివాళులు




మధిర,ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు, మహాత్మా జ్యోతిరావు పూలే గారి 195వ జయంతి ( 11 ఏప్రిల్) పురస్కరించుకుని తెనుగోళ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మహాత్మ జ్యోతి రావు చిత్ర పటానికిఘన నివాళి అర్పించారు. దేశానికి, సమాజానికి పూలే అందించిన సేవలను ఈ సందర్భంగా పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్ణవివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతికోసం, మహాత్మాపూలే ఆచరించిన కార్యాచరణమహోన్నతమైనదన్నారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండా, విద్య, సమానత్వం ద్వారానే సమాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే మహాత్మా పూలే గారి ఆలోచన విధానాన్నే ఆశయాలతో మన అందరం ముందుకు వెళ్లాలని కోరారు .

## కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ప్రజా పాలన : కులరహిత సమాజం కోసం, మహిళలు కూడా పురుషులతో సమానంగా చదువుకొని ఎదిగేందుకు ఎంతో కృషి చేసిన గొప్ప మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని, నేటి యువత అయనను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు తెలియజేశారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జ్యోతిబాపూలే 195వ జయంతి ఉత్సవాలను జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ శాసన సభ్యుడు డాక్టర్ మెతుకు ఆనంద్, జిల్లా ఎస్పి నారాయణ, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి పుష్పలత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మల్లేశం, డిడబ్ల్యూఒ లలితాకుమారి, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటికాల భాస్కర్ కు ఉగాది పురస్కారం



మధిర, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:గత 20 సంవత్సరాలుగా మధ్య తరగతి గృహ నిర్మాణ రంగం లో ప్రజలకు విశేష సేవలు అందించినందుకు గాను "అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య"లో జు హైద్రాబాద్,చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో ఇటికాల భాస్కర్ కు తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి, దైవజ్ఞ శర్మ ద్వారా ఉగాది పురస్కాఅందించారు..ఇటికాల ప్రస్తుతంమణుగూరు,మధిర మునిసిపాలిటీ లలో %ూూ% గా పనిచేస్తున్నారు..భాస్కర్ మధ్యతరగతి వారి గృహనిర్మాణం కోసం 10 పుస్తకాలు వ్రాశారు...వాస్తుని,ఆధునిక ఇంజినీరింగ్ ని కలగలిపి ఆయన వ్రాసిన పుస్తకాలు తెలుగు,కన్నడ,ఆంగ్ల భాషల్లో ప్రచురితం అయి ప్రజాదరణ పొందాయి.గతం లో ఇటికాల తమ రచనలకు,సామాజిక సేవలకు పలు రివార్డులు,అవార్డ్ లు పొందారు

## విలేఖరిని దూషించి..చంపుతానని బెదిరించిన వారిపై కేసు నమోదు

మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 10, ప్రజా పాలన :విలేఖరి ని అసభ్య పదాలతో దూసించి, చంపుతామని బెదిరింపులు చేసిన జన్నారం మండలానికి చెందిన యూసుఫ్, అజయ్ ల పై కేసునమోదు చేసినట్లు మంచిర్యల ఎసిపి అఖిలేష్ మహాజన్ తెలిపారు. వివరాల్లో కి వెళ్ళితే ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రికలో మంచిర్యల బ్యూరో ఇంచార్జి గా పనిచేస్తున్న కామెర వెంకట స్వామి విధినిర్వాహణలో బాగంగా మార్చి 22న జన్నారం మండలకేంద్రంకు వెళ్లారు అక్కడ ఒక చెరువు దగ్గర లో పంటపొలాల మట్టి పోసి చదును చేయడాన్ని చూసి పోటో తీసుకుని రావడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఒక వ్యక్తి నివెవరూ అని ప్రశ్నించగా విజిటింగ్ కార్డు ఇచ్చి వెళ్ళి పోయాడు. ఇదీలా ఉండగా విలేఖరి వార్త రాయడం వలన తమకు ఏమైన నష్టం జరుగుతుందోనని బావించి మండల కేంద్రంకు చెందిన యూసఫ్, అజయ్ అను ఇద్దరు పోన్ ద్వారా సదరు విలేఖరి ని అసభ్యంగా దూసించారు.వార్త రాసినట్లయితే ఆ వార్త వలన ఏమైన నష్టం జరుగుతే చంపుతామని బెదిరింపులు చేసారు.దీంతో అదేరోజు బాదితుడు పోలీసులు స్టేషన్ లో ఇచ్చిన పిర్యాదు ను తీసుకుని కేసు నమోదు కోసం కోర్టు అనుమతి కొసం పంపించడం జరిగింది. న్యాయస్థానం అనుమతి రావడంతో వారిద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఎసిపి తెలిపారు.

...అసలేం జరిగింది..

గత నెల 22న జన్నారం మండల కేంద్రంలో ఒక ఊరిచెరువుకు సంబంధించిన 22ఫీట్లు చెరువు భూమి తన పట్టా భూమిలో కలుపుకుని వెంచర్ వేస్తున్నారనే సమాచారం మేరకు ప్రజాపాలన బ్యూరో ఇంచార్జి వెంకట స్వామి ఆ ప్రాంతానికి. వెళ్లి పోటో సేకరించుకుని రావడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న రియలెస్టేట్ వ్యాపారి తన అనుచరులతో కలసి సెల్ పోన్ లో బెదిరింపులకు పాల్పడ్డారు. వార్తలు రాసినా..ఆ వార్తా కథనాల ద్వారా ఏదైనా నష్టం వాటిల్లిందని తెలిసినా చంపేస్తామని బెదిరించారు. అసభ్య పదజాలంతో దూషించారు.దింతో సంబంధించిన విలేఖరి అదేరోజు మంచిర్యాల పోలీసులు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై మార్చి 23 న ప్రజాపాలన లో వార్తా కథనం ప్రచురించడం జరిగింది.

జన్నారం మండలంలో దాదాపు గా 11సంవత్సరాల సుదీర్ఘంగా వివిధ పత్రికల్లో పనిచేసిన విలేకరిని దూసించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా లోని జర్నలిస్ట్ సంఘాల నేతలు విలేఖరి ని చంపుతానని బెదిరించిన వారిని అరెస్టు చేయాలని గళమెత్తాయి. ఈ సంఘటన పై మంచిరాల ఏసిపి విచారణ చేపట్టారు.

## ప్రిన్స్ పైప్స్‌కు అనుకూలంగా ఉత్తర్వ్యులిచ్చిన బాంబే హైకోర్టు

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రిన్స్ ప్లాటినమ్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్, విగర్ ప్లాస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ధనంజయ్ బ్రాస్ ప్రొడక్ట్స్‌కు వ్యతిరేకంగా ప్రిన్స్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ లిమిటెడ్ దాఖలు చేసిన ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన వ్యాజ్యానికి అనుకూలంగా బాంబే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వ్యును జారీచేసింది. జస్టిస్ జీఎస్ పటేల్ తన ఉత్తర్వ్యులలో ప్రిన్స్ ప్లాటినమ్ ట్రేడ్ మార్క్‌ను ప్రిన్స్ ప్లాటినమ్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్, విగర్ ప్లాస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ధనంజయ్ బ్రాస్ ప్రొడక్ట్స్‌లు ఉపయోగించడంతో పాటుగా ప్రిన్స్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ లిమిటెడ్ నిర్మించిన గుడ్‌విల్, పరపతిని సొమ్ము చేసుకునే ప్రయత్నం చేశాయన్నారు.

## మహాత్మా పూలే గొప్ప సంఘ సంస్కర్త:అర్బన్ సి.ఐ. శరత్ బాబు.



పొన్నూరు ప్రజా పాలన ప్రతినిధి : మహాత్మా జ్యోతిరావు పూలే ఒక గొప్ప సంఘ సంస్కర్త గా భారత దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారని పొన్నూరు అర్బన్ సి.ఐ పి.శరత్ బాబు నివాళు లర్పించారు. ఆదివారం మహాత్మా పూలే జయంతి సందర్భంగా స్థానిక పాతపొన్నూరు లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షేక్ జిలాని మాస్టారు, అక్కిదాసు జాషువా, కాంగ్రెస్ నాయకుడు జక్కా శ్రీనివాస్, మహమ్మద్ గౌస్,షేక్ జానిభాషా,టైలర్ బాబు, షేక్ మెమన్ బాషా,ఉస్మాన్ మేస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మార్పుకోసం పాట పాడిన వ్యక్తి జ్యోతిరా వు పూలే: వంగవీటి రంగా



జగ్గయ్యపేట ఏప్రిల్ 11 ప్రజా పాలన: జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు వంగవీటిరంగా మరియు జగ్గయ్య పేట రూరల్ మండల అధ్యక్షుడు కిషోర్ బాబు ఆధ్వ ర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయం తి కార్యక్రమము.జగ్గయ్యపేట స్థానిక ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి జగ్గయ్యపేట భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలుపూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈసందర్భంగా టౌన్ ప్రెసి డెంట్ వంగవీటి రంగా మాట్లాడుతూ పూలే18 27 ఏప్రిల్11 న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో గోవిం దరావు పూలే, చిమన బాయ్ దంపతులకు జన్మిం చా రని, సామాజిక మార్పుకోసం అప్పట్లోనే బడుగు బల హీన వర్గాలకు చెందిన వారికి చదువు ద్వారానే జాతి అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.పూలే ప్రజల్లో సాంఘిక మార్పు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తని తె లి పారు. జగ్గయ్యపేట రూరల్ మండల ప్రెసిడెంట్ కిషో ర్ మాట్లాడుతూ పూలే గారు భారత దేశంలో ఆధుని క సమాజంనెలకొల్పేందుకు కృషి చేసిన గొప్ప ఆధు నిక యుగపురుషుడు అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు వంగవీటి రంగా రావు, జగ్గ య్యపేట రూరల్ మండల అధ్యక్షులు కిషోర్బాబు, పె నుగొండ రామకృష్ణ,సుబ్బరాజు,జగన్మోహన్ రావు,మే డూరి.వెంకటేశ్వరరావు, పచ్చిపాల నాగేశ్వరరావు యాదవ్, సుంకర శ్రీనివాస్ రావు, పసుపులేటి శ్రీ కృష్ణ, ధనుంజయ వర్మ.కరోనా దృష్ట్యా కొద్ది మంది పా ల్గొవ డం జరిగింది.

# ముఖ్యమంత్రి గారు.. జిల్లా ఇన్చార్జి మంత్రి గారు .. మీరు ఎక్కడ..?

మచిలీపట్నం, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:కృష్ణా జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో జరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేక, అవినీతి కార్యక్రమాలపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణ చేయాలని మచిలీపట్నం జనసేన నియోజకవర్గ అధికార ప్రతినిధి లంకిశెట్టి బాలాజీ ఆదివారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం మార్కెట్ యార్డ్ నుండి తరలి వెళ్తున్న 400 బస్తాల రేషన్ బియ్యం లారీని పెడన పోలీసులు పట్టుకున్న 24 గంటలు జరగకముందే, ఆదివారం మచిలీపట్నంలో మరో రేషన్ బియ్యం డంప్ ని స్థానిక రాజుపేటలో పోలీసులు కనుగొన్నారని, దీనికి బాధ్యులైన అధికారులు రాజకీయ నాయకుల పై చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు. మచిలీపట్నం పెడన నియోజకవర్గాల్లో మడ అడవులను అనధికారికంగా తొలగించి, అక్రమంగా ప్రభుత్వ భూముల లోని ఇసుకను తరలిస్తున్న ఇసుక మాఫియా పై నియంత్రణ ఏదని బాలాజీ ప్రశ్నించారు. మచిలీపట్నం, పెడన నియోజకవర్గాలలో ఎన్ని కేసులు పెట్టినా ఈరోజుకి పెద్ద ఎత్తున కాపు సారా బట్టీలు విచ్చలవిడిగా కాస్తున్నారని, దీనికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు. మచిలీపట్నానికి గుడివాడ పరిసర ప్రాంతాల నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీల పై పోలీసులు అమాయకులైన డ్రైవర్ లు పై కేసులు పెడుతున్నారని, ఈ మాఫియా వెనుక ఉన్న వ్యక్తుల పై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు. 750 బస్తాల రేషన్ బియ్యం బహిరంగ మార్కెట్లో తరలి వెళ్ళిపోతుంటే డిపో డీలర్లపై, గాని అందుకు సహకరించిన అధికారులపై గాని ఎందుకు చర్యలు తీసుకోలేదని బాలాజీ ప్రశ్నించారు?. జిల్లా కేంద్రం మచిలీపట్నంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పరంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, మచిలీపట్నానికి అదనంగా మరో వాటర్ స్టోరేజ్ ట్యాంకు ఏర్పాటు చేయాలని బాలాజీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నంలో సుమారు సంవత్సరానికి పైగా ఖాళీగా ఉన్న న్యాయస్థానాలలో న్యాయమూర్తులను నియమించాలని కూడా బాలాజీ విజ్ఞప్తి చేశారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు అక్రిడేషన్ కార్డులను, నివేశన స్థలాల ను వెంటనే ఇవ్వాలని బాలాజీ డిమాండ్ చేశారు. బందరు పోర్టు పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని, రెండు సంవత్సరాలు పూర్తయిన ప్రభుత్వ



పరంగా పనులు ప్రారంభించకపోవడం జనాన్ని మోసం చేయడమేనని బాలాజీ విమర్శించారు. మచిలీపట్నంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేయాలని బాలాజీ కోరారు. కరోనా నియంత్రణ కోసం అన్ని సచివాలయాల్లో టీకాలను అందుబాటులో ఉంచాలని బాలాజీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## టీకా ఉత్సవ్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి:డాక్టర్ డి.వాసు






నరసరావుపేట, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:కోవిడ్ వ్యాప్తి నివారణ లో భాగంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ వ్యాప్తి నివారణకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగానే నలబై ఐదు సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ వ్యాక్షిన్ తప్పక వేయుంచు కోవాలి అని దీనిపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కలిపించడానికి నరసరావుపేట పార్లమెంట్ కేంద్రంలో పనిచేసే నాన్ పొలిటికల్ యన్. జి. ఓ సంస్థ ఐన రోడ్డు సేఫ్టీ స్వచ్ఛంద సంస్థ వారు తరువాత చేసిన ఆడియో తో కూడిన టీకా ఉత్సవ్ ప్రచార రథాన్ని స్థానిక ఏరియా ఆస్పత్రిలో డాక్టర్ డి. వాసు గారు వచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ హనుమకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పదకుండవ తేదీ నుంచి పద్నాలుగవ తేదీ వరకు ''టీకా ఉత్సవ్'' కార్యక్రమము ప్రకటించారు అని దీనిపై ప్రజా అవగాహన కలిపించడానికి ఆర్. కె. దుర్గ పద్మజ ప్రెసిడెంట్ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ మరియూ గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ నాన్ ఆఫీసీయో సభ్యులు స్వచ్ఛంద ముగా ముందుకు రావడంచాలా గొప్ప విషయం అని, ఇటువంటి యన్. జి. ఓ ల ద్వారానే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్తాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ పద్మజ మాట్లాడుతూ మా యన్. జి. ఓ నీతి ఆయోగ్ లో నమోదు కాబడిన సంస్థ అని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలప థకాలు ప్రజల్లోకి తీసుకుపోవడానికి ముందు ఉంటుంది అని, భారత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ గారు మన భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు మరి అనేకమంది పెద్దలు ముందుగా కోవిడ్ నివారణకు టీకా వెయ్యుచుకున్న సంగతి అందరికీ తెలిసిందే అని మరి భారత దేశంలో ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఉచితంగా కోవిడ్ టీకా వేస్తున్నారు అని, ప్రజలు కూడా తమ వంతు బాధ్యత గా 45సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ టీకా వేయుంచు కోవాలి అని మేము ప్రచారం చేస్తూ ఉంటాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు బాషా, కోటేశ్వరరావు,బంగారయ్య, వెంకటేశ్వరరావు, సాంబశివరావు మరియు మిన్నీ జోషి, అన్నమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కరోనా కి మాస్కు ఒకటే ఆయుధం:కారంపూడి ఎస్సై గల్లా రవికృష్ణ



కారంపూడి, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి:ప్రపంచ ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనా మహమ్మారి నుంచి ప్రతి ఒక్క రూ తమని తాము కాపాడుకోవాలంటే తమ చేతిలో ఉన్న ఒకే ఒక్క ఆయుధం మాస్క్ అనే ఆయూధం మాత్రమేనని గుంటూరు జిల్లా కారంపూడి ఎస్సై గల్లా రవికృష్ణ తెలి ఓపారు ఈ సందర్భంగా కారంపూడి పట్టణ మరియు మండల పరిధిలోని ప్రజలకి ఈ సందర్భంగా పలువురికి అవగాహన కల్పిస్తూ కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఒక్కరూ పని లేకుండా ఇంటి నుంచి మాత్రం బయటికి అసలు రాకూడదని వస్తే ప్రతి ఒక్కరు తప్పని సరిగా మాస్కు ధరించి రావాలని మాస్కు ధరించ కుండా బయటికి వస్తే వారికి జరిమానా విధించడం జరుగుతుందని కరోనా మహమ్మారి బారిన పడకుండా ప్రజలు అందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని ప్రతి ఒక్కరూ పోలీస్ మరియు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని జలుబు జ్వరం లాంటి వస్తే తమతమ పరిధిలోని ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించాలని ఈ సందర్భంగా మండల ప్రజలకు కారంపూడి ఎస్సై గల్లా రవి కృష్ణ సూచించారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



పొన్నూరు, ఏప్రిల్ 11, ప్రజాపాలన ప్రతినిధి: పోన్నూరు లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పేద బడుగు వర్గాలు కోసం దేశ ప్రజల చైతన్యం కోసం పూలే,సావిత్రి భాయ్ పూలే దంపతులు చేసిన సేవలను వివరిస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొద్దులూరి రంగారావు, వడ్రాణం ప్రసాద రావు,బోయిన శివనాగరాజు, ఆకుల వెంకటేశ్వరరావు, కొల్లేరు శ్రీనివాసరావు, ప్రగడ బాలాజీ, దక్కుమల్ల రవి,మోపర్తి ప్రమీల, మూకీరి అనిల్ కుమారి,షేక్ షర్మిల, తదితరులు పాల్గొన్నారు.

## రాంగ్ నెంబర్ సినిమా పోస్టర్ విడుదల




వేటపాలెం, ప్రజాపాలన: మండల పరిధిలోని రామన్నపేట పంచాయితీ రావూరి పేట శివారులో వేంచేసియున్న శ్రీ కనక నాగవరపమ్మ దేవస్థానంలో ఆదివారం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అచ్చింశెట్టి భానుమూర్తి రాంగ్ నెంబర్ సినిమా పోస్టర్ విడుదల చేశారు. రంగస్థలం, పుష్ప మొదలైన సినిమాలలో విలన్ పాత్రలో నటించిన అజయ్ ఘోష్ మాట్లాడుతూ ఈ సినిమా చీరాల, వేటపాలెం చెందిన అనేక గ్రామీణ ప్రాంతాల్లో షూటింగ్ జరిగిందని, అంతా కొత్తవారు నటించారని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. అమ్మవారి సన్నిధిలో పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ సినిమా నాగవరపమ్మ ఆశిస్సులతో విజయం సాధించరన్నారు. ఈ కార్యక్రమంలో హీరో మరుత్ కుమార్, దర్శకుడు సాంబశివరావు, నిర్మాత శంకర్, ధర్మకర్త బండ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే కు ఘన నివాళి



జగ్గయ్యపేట ఏప్రిల్ 11 ప్రజా పాలన పట్టణంలో, బ స్టాండ్ సెంటర్ లో జ్యోతిరావు పూలే 194 వ జయం తి కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ యువనా య కులు శ్రీ.సామినేని.ప్రశాంత్ బాబుపాల్గోని వారి విగ్ర హా నికి పూలమాలతో సత్కరించి నివాళులు అర్పిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతి రావు పూలే గారు సామాజిక కార్యకర్త గా సమాజంలో ఉన్న అసమానతలు పట్ల యుద్ధం చేసారని,కుల ని ర్మూలన కోసం కృషి చేసిన మహనీయులు అని,ఆ యన కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణిచివేత కు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజ లకు ఆత్మస్థైర్యం నింపేందుకు ప్రయత్నం చేశార ని,వా రి హక్కులు కోసం పోరాడి,సాధికారత కల్పనకు కృషి చేసారని,కోట్లాదిమంది ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆయన సేవలను ఈరోజు స్మరించు కుంటూ నివాళులు అర్పించడం మనందరి భాద్యత అని అన్నారు.

## మహాత్మా జ్యోతి రావ్ పూలే జయంతి

విశాఖపట్నం ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి : కాకినాడ కలెక్టర్ ఆఫీస్ కూడలి లో మానవుల విద్యా దార్శినికుడు ఆధునిక వైతాలికుడు మహాత్మా జ్యోతి రావ్ పూలే గారి జయంతి రాష్ట్రప్రభుత్వం వారి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంకు ముఖ్యఅతిథిగ రాజ్యసభ సభ్యులు పిల్లి శుభాష్ చంద్రబోస్, మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ గారు, ఎంపీ శ్రీమతి వంగ గీతవిశ్వనాధం, స్థానిక ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జిల్లా కలెక్టర్ మురళీధర్, మునిసిపల్ కమీషనర్ , జిల్లాలో ఇతర ముఖ్య అధికారులు, మరియు బిసి ఎస్సి సంఘాలు , తూర్పుగోదావరి జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్,డి, సుబ్బారావు, అధికార ప్రతినిధులు,ఉపాధ్యాయ, ఉపధ్యాయనీ మణులు ఈ యొక్క పూలే మహనీయుడు కార్యక్రమం విజయవంతగా జరిగినదని



# మహేష్ తో రాజమౌళి సినిమా అప్పుడే ?



రాజమౌళి తన నెక్స్ట్ మూవీ సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేస్తున్నాడని, ఆ మధ్యే జక్కన్న క్లారిటీ ఇచ్చాడు. ఇక అప్పటి నుండి ఈ సినిమా పై అనేక రూమర్స్ బాగా వైరల్ అయ్యాయి. ఇప్పుడు మరో రూమర్ ఒకటి ఈ సినిమా గురించి బాగా వినిపిస్తోంది. ఈ సినిమా వచ్చే ఏడాదికి గాని మొదలు కాదని తెలుస్తోంది. ఈ గ్యాప్ లో మహేష్ త్రివిక్రమ్ తో ఒక సినిమా చేస్తాడట. ఆ సినిమా తరువాత రాజమౌళి సినిమా మీదకు వెళ్తాడట. ఇక రాజమౌళి – మహేష్ సినిమా పై కూడా అప్పుడే అనేక ఊహాగానాలు మొదలైపోయాయి. ఛత్రపతి శివాజీ చరిత్ర ఆధారంగా రాబోతోందట ఈ సినిమా. మహేష్ బాబు ఈ సినిమాలో ఛత్రపతి శివాజీగా నటిస్తున్నాడట. మరి ఈ రూమర్ లో ఎంతవరకు నిజం ఉందో చూడాలి. ఏది ఏమైనా ఈ సినిమా పై రూమర్స్ మాత్రం ఆగడం లేదు. ఇక ప్రసుతం మహేష్ పరుశురామ్ దర్శకత్వంలో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అలాగే రాజమౌళి డైరెక్షన్ లో రాబోతున్న అత్యున్నత భారీ మల్టీస్టారర్ ఆర్ఆర్ఆర్. ఈ సినిమా పై పాన్ ఇండియా లెవల్లో ఫుల్ అంచనాలు ఉన్నాయి.

# చరణ్ తో సినిమా పై టాలెంటెడ్ డైరెక్టర్ క్లారిటీ !



దర్శకుడు గౌతమ్ తిన్ననూరి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కి కథ వినిపించాడని.. చరణ్ కూడా కథ విని బాగుందని అన్నాడని.. ఈ ఏడాది నవంబర్ లో దీపావళికి స్పెషల్ గా ఈ సినిమాని మొదలు పెట్టనున్నారని తాజాగా సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే తాజాగా ఈ వార్తల పై దర్శకుడు గౌతమ్ తిన్ననూరి స్పందిస్తూ.. 'తను ప్రస్తుతం జెర్సీ సినిమాని హిందీలో రీమేక్ చేస్తున్నానని.. తానూ ఏ తెలుగు హీరోకు ఇంతవరకు కథ చెప్ప లేదని.. ముఖ్యంగా చరణ్‌తో నేను సినిమా చేయనున్నట్టు వస్తున్న వార్త లన్ని అవాస్తవం అని గౌతమ్ క్లారిటీ ఇచ్చాడు. ఇక గౌతమ్ లాస్ట్ మూవీ 'జెర్సీ' సూపర్ హిట్ టాక్ తో పాటు క్లాసిక్ మూవీ అని అనిపించుకుం ది. పైగా గౌతమ్ 'జెర్సీ' సినిమాని హిందీలోకి రీమేక్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోగా షాహిద్ కపూర్ నటిస్తున్నాడు. హీరోయిన్ గా మృణాల్ ఠాకూర్ కనిపించనుంది. అయితే తెలుగు జెర్సీలో కొన్ని మార్పులు చేసి హిందీలోకి తెరకెక్కిస్తున్నాడు గౌతమ్. ముఖ్యంగా హీరో కొడుకు పాత్రను కొత్తగా రాసినట్లు అలాగే తండ్రి పాత్ర మధ్యలో ఆపేసిన క్రికెట్ జర్నీని, కొడుకు పాత్ర కంటిన్యూ చేస్తోన్నట్లు గౌతమ్ స్క్రిప్ట్ లో కొన్ని మార్పులు చేశాడట. మరి గౌతమ్ తిన్ననూరి హిందీలో సక్సెస్ అవుతాడో లేదో చూడాలి

# పవన్ కల్యాణ్ తో మరొకటి ప్లాన్ చేస్తున్నా: దిల్ రాజు



'వకీల్ సాబ్' సినిమా విజయవంతం కావడంతో.. చిత్ర యూనిట్ చాలా సంతోషంగా ఉంది. ఈ నేపథ్యంలో శనివారం చిత్ర బృందం హైదరాబాద్ లోని సుదర్శన్ థియేటర్ లో ప్రేక్షకుల మధ్య సినిమాను వీక్షించింది. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు ప్రేక్షకులను ఉద్దేశించి కాసేపు మాట్లాడారు. పవన్ కల్యాణ్ ఇమేజ్ ను పక్కనపెట్టి వకీల్ సాబ్ చేయడానికి ఒప్పుకున్నారని అన్నారు. ఈ సినిమాను అన్ని వర్గాల ప్రేక్షకులూ ఆదరిస్తున్నారని చాలా ఆనందంగా ఉందని చెప్పారు. దర్శకుడు వేణు శ్రీరామ్ మంచి సినిమా అందించారని అన్నారు. తన డ్రీమ్ హీరోతో.. రైట్ సినిమా వచ్చిందని ఇదంతా డైరెక్టర్ వల్లేనని అన్నారు. ఇక ప్రేక్షకులకు పవన్ ఒక సందేశం పంపారని దిల్ రాజు అన్నారు. కరోనా తీవ్రంగా ఉన్నందు వల్ల ప్రతీ ఒక్కరు తప్పకుండా మాస్కులతోనే థియేటర్ కు రావాలని పవన్ సూచించారని చెప్పారు. ఫ్యాన్స్ కు మరో గుడ్ న్యూస్ కూడా ఉందని చెప్పారు దిల్ రాజు. ప్రీ-రిలీజ్ ఈవెంట్ మాదిరిగా.. మరో ఈవెంట్ ప్లాన్ చేస్తున్నామని చెప్పారు. దానికి పవన్ ను తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. 'వకీల్ సాబ్ మీట్' ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు చెప్పారు దిల్ రాజు.



## ఏప్రిల్ 16 న విడుదల కానున్న ఇట్లు అంజలి

శ్రీకృష్ణ వొట్టూరు సమర్పణలో ఓమా ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీ కార్తికేయ, హిమాన్సీ, శుభాంగి పంత్ హీరో హీరోయిన్లుగా నవీన్ మన్నేల స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తోన్న చిత్రం %--%ఇట్లు అంజలి%-. రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 16న రిలీజ్ అవుతుందిదర్శక నిర్మాత నవీన్ మన్నేల మాట్లాడుతూ ప్రేమలేఖ ఆధారంగా సాగే ఇదొక డిఫరెంట్ రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ చిత్రం. ఇప్పటి వరకు వచ్చిన థ్రిల్లర్స్ సినిమాల్లో కన్నా చాలా విభిన్నంగా ఉంటుంది. టీమ్ అంతా కష్టపడి సినిమా చేసాం. మా కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కుతుందన్న నమ్మకంతో ఉన్నాం. ఇందులో చాలా రిస్కీ షాట్స్ ఉన్నాయి. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా అవుతుంది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈనెల 16 న రిలీజ్ చేస్తున్నాము అన్నారు.

# చిరు 'కింగ్ మేకర్' ?



కింగ్ అవ్వటం వేరు... 'కింగ్ మేకర్' అవ్వటం వేరు. ఈ రెంటిలో ఎవరు గొప్పా అంటే 'కింగ్ మేకర్' అని చెప్తారు. చాలా మంది తమను తాము 'కింగ్ మేకర్' గా రింగ్ మాస్టర్ గా ఫీలవుతూంటారు. అయితే నిజమైన 'కింగ్ మేకర్'లు అరదుగా ఉంటారు. అసలైన 'కింగ్ మేకర్' ఎలా ఉంటారో చిరంజీవి చెప్పబోతున్నారట. అదీ రాజకీయాల్లో చిరు 'కింగ్ మేకర్' అనిపించుకోబోతున్నారు. అయితే నిజ జీవితంలో కాదు ..తెరపైన . 'కింగ్ మేకర్' టైటిల్ తో ఆయన ఓ సినిమా చెయ్యబోతున్నారు. ఎవరా డైరక్టర్ ఏమా కథ అంటే... చిరంజీవి వరస పెట్టి చేస్తున్న సినిమాల్లో "లూసిఫర్" రీమేక్ ఒకటి. ఈ సినిమా కు మంచి క్రేజ్ ఉంది. ఈ సినిమాకు రకరకాల టైటిల్స్ అనుకుంటున్నారు. వాటిలో రెండు టైటిల్స్ చిరంజీవికి నచ్చాయట. 'కింగ్ మేకర్' అందులో ఒకటి. రెండో టైటిల్ 'అన్న' అంటున్నారు. పంచెకట్టులో ఫుల్ లెంగ్త్ రోల్ లో ఈ సినిమా చిరంజీవి కనపడబోతున్నారు. రాజకీయ చదరంగంలో విజేతగా నిలిచే ఓ యోధుడు కథ ఇది. ఎత్తుకు పై ఎత్తులతో కథకథనం నడుస్తుంది. ఈ సినిమా కాన్సెప్టుకు తగ్గట్లు చూస్తే 'కింగ్ మేకర్' ది బెస్ట్ టైటిల్ అనిపిస్తుంది. అలాగే టైటిల్ కూడా పవర్ ఫుల్ గా ఉంటుంది. టైటిల్ పెట్టారంటే ఫ్యాన్స్ కూడా ఎగ్జైట్ ఫీల్ అవ్వాలి. అందులో మెగా ఫ్యాన్స్ అంటే వాళ్లకు కొన్ని లెక్కలు ఉంటాయి. చిరంజీవి ఎలా చూడాలనుకుంటున్నారనే దానిపై క్లారిటీ ఉంటుంది. ఈ విషయాలన్ని చిరుకు బాగా తెలుసు. అందుకే ఆయన సెకండ్ ఇన్నింగ్స్ లోనూ సక్సెస్ ఫుల్ స్టార్ గా యంగ్ హీరోలకు పోటీ ఇవ్వగలుగుతున్నారు. ఇక ఈ రీమేక్ విషయానికి వస్తే....తమిళ దర్శకుడు మోహన్ రాజా ఇప్పటికే స్క్రిప్టు వర్క్ పూర్తి చేసారు. మన తెలుగు ప్రేక్షకులుముఖ్యంగా మెగాభిమానుల అభిరుచికి తగ్గట్టు ఈ సినిమా కథలో కీలక మార్పులు చేర్పులు చేశారని సమాచారం. సురేఖ కొణిదెల సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్ సూపర్ గుడ్ ఫిలిమ్స్ ఎన్వీఆర్ ఫిలిమ్స్ బ్యానర్స్ పై ఆర్ బి చౌదరి ఎన్ వి ప్రసాద్ నిర్మిస్తున్నారు. థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు.

# నయనతార .. సింగిల్ పీస్ .. అంతే!



నయనతార .. తమిళనాట ఈ పేరుకి గల క్రేజ్ అంతా ఇంతా కాదు. అక్కడి స్టార్ హీరోల క్రేజ్ తో ఆమె క్రేజ్ ను కొలుచుకోవచ్చు .. పోల్చుకోవచ్చు. నయనతార ఏ ముహూర్తంలో వెండితెరకి పరిచయమైందోగానీ అప్పటి నుంచి ఇప్పటివరకూ కెరియర్ పరంగా ఆమె వెనుదిరిగి చూసుకోలేదు. ఇండస్ట్రీలో పరిచయాలే అవకాశాలు తెచ్చిపెడతాయని చాలామంది నమ్ముతుంటారు. సినిమా ఫంక్షన్స్ లో మెరిస్తే ఛాన్సులు వస్తాయని భావిస్తారు. కానీ నయనతార ఎవరితోనూ సాన్నిహిత్యంగా ఉండదు .. ఇతరుల సినిమా ఫంక్షన్స్ కి కాదుగదా తన సినిమాల ప్రమోషన్స్ కే తాను వెళ్లదు. సాధారణంగా ఆర్టిస్టుల వ్యక్తిగత జీవితాల ప్రభావం వాళ్ల కెరియర్ పై పడుతుంటుంది. దాంతో అవకాశాలు తగ్గడం జరుగుతూ ఉంటుంది. అలా చూసుకుంటే నయనతార ఈ పాటికి ఇండస్ట్రీ వదిలేసి వెళ్లిపోవాలి. కానీ ప్రేమవ్యవహారాలు ఆమె కెరియర్ ను ఎంత మాత్రం డ్యామేజ్ చేయలేకపోయాయి. పైగా అంతకుముందు కంటే ఎక్కువగా ఆమె బిజీ అయింది. తమ గురించి ఏదైనా ఒక వార్త గుప్పుమంటే ఎవరైనా 'విషయం అదికాదు ఇదీ ..' అని చెప్పడానికి ట్రై చేస్తారు. కానీ నయనతారకి అలాంటి అలవాటే లేదు. సమాధానాలు చెప్పడం .. సంజాయిషీలు ఇవ్వడం వంటి ప్రోగ్రామ్స్ లు ఆమె పెట్టుకోదు. సిన్సియర్ గా తన పని తాను చేసుకుపోతుంటుందంతే!చిన్న హీరోలతో సినిమాలు చేస్తే స్టార్ డమ్ తగ్గుతుందని చాలామంది హీరోయిన్లు భయపడతారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తే రిజల్ట్ కి పూర్తి బాధ్యత తామే వహించవలసి వస్తుందని టెన్షన్ పడతారు. అలాగే కొత్త దర్శకులతో సినిమాలు చేయడానికి కూడా ఆలోచన చేస్తారు. కానీ నయనతార ఇవన్నీ బ్రేక్ తీసుకోకుండా బ్రేక్ చేసేసింది. ఆమెకి కావలసింది కథ .. అందులో తన పాత్ర అంతే. వాటికి తాను ఎంతవరకూ న్యాయం చేశానా అనేది మాత్రమే ఆమె ఆలోచన చేస్తుంది. ఏడాదికి ఆమె అరడజనుకు మించి సినిమాలు చేసిన సందర్భాలు ఉన్నాయి. కెరియర్ ను మొదలు పెట్టి 17 ఏళ్లు అయినా ఆమె క్రేజ్ .. డిమాండ్ ఇంతవరకూ తగ్గలేదు. తాము అనుకున్నట్టుగా ఇండస్ట్రీని ఏలిన నాయికలు చాలా తక్కువమంది .. అలాంటివారిలో కూడా నయనతార స్థానం ప్రత్యేకమనే చెప్పుకోవాలి.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989